# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు




నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం 8



# పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం

- ప్రధాని సూచనలు తప్పక పాటిద్దాం
- పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గిద్దాం
- విదేశాలకు వద్దు.. స్వదేశీ పర్యాటకం చేద్దాం
- వర్క్ ఫ్రమ్ హోమ్‌ను ప్రోత్సహిద్దాం
- నాదేశం-నా బాధ్యత ఆలోచన రావాలి
- రెండ్రోజుల్లో ప్రభుత్వ కార్యాచరణ ప్రకటిస్తాం
- విద్య, వైద్యంలో ఏపీ ముందంజలో ఉండాలి
- విశాఖని విశ్వనగరంగా అభివృద్ధి చేస్తాం
- అమరావతిని మేటి నగరంగా తీర్చిదిద్దుతున్నాం
- రెండేళ్లలో ప్రపంచానికి మన క్వాంటం కంప్యూటర్లు
- బైసర్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

2

పశ్చిమ ఆసియా యుద్ధం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన ఎనిమిది అంశాలను పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకటి రెండురోజుల్లో దీనిపై ఓ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వర్సిటీ, మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేశారు. మెడికల్ కాలే జీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్షమందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఎదగనుందని పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రాబోతోంది. రెండేళ్లలో ప్రపంచానికి క్వాంట మ్ కంప్యూటర్లు మన అమరావతి నుంచి సరఫరా చేస్తాం. అమరావతితో పాటు విశాఖను విశ్వనగరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

- ❑ కాన్వాయ్ వాహనాలు 50 శాతం తగ్గించాలి
- ❑ మంత్రులు, వీఐపీలకూ అమలు చేయాలి
- ❑ డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లకు ఆదేశాలు

9

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటనల సమయంలో తన కాన్వాయ్‌లో ఉండే వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గిం చాలని ఆదేశాలు జారీ చేశారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లకు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మంత్రులు, ఇతర వీఐపీలు కూడా సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# సైబర్ నేరాలపై ఉక్కుపాదం

- గోల్డెన్ అవర్‌లో ఫండ్ రికవరీపై దృష్టి
- నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించాలి
- ఎంఏహెచ్ ఏఐ వంటి టూల్స్ వినియోగం
- ఆధార్ సహా బయోమెట్రిక్స్‌తో అరికట్టాలి
- ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించాలి
- ఆర్థిక మోసాలపై నియామవళి రూపకల్పన
- సైబర్ నేరాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

3






# త్వరలో డేటా డ్రివెన్ గవర్నెన్స్

- పక్కాగా గణాంకాల సేకరణ..అంచనాలు
- సామర్థ్యం పెంపుతోనే పటిష్ట ఆర్థిక వ్యవస్థ
- ట్రాక్ చేయని సూచికలనూ గుర్తించాలి
- మండల స్థాయి వరకు ఉద్యోగులకు శిక్షణ
- మూడునెలల పాటు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం
- ప్రణాళిక శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

3



7

# మహానాడు సన్నాహక సమావేశం

సింహపురిలో పసుపు పండుగకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నెల 27, 28, 29 తేదీలలో జరుగునున్న మహానాడుకు సన్నాహక సమావేశం బుధవారం కొడవలూరు మండలం కిసాన్ సెజ్‌లో జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో మంత్రులు వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, పొంగూరు నారాయణ, ఫరూక్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, ఆనం రామనా రాయణరెడ్డి, వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్దన్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనలో ఎంఎస్ఎంఈలే కీలకం

- చిన్న కంపెనీలు ప్రపంచ స్థాయికి ఎదగాలి
- "మేడ్ ఇన్ ఆంధ్ర.. మేడ్ ఫర్ ఇండియా.. మేడ్ ఫర్ ది వరల్డ్" లక్ష్యంగా అడుగులు
- 100 కంపెనీలు ఎన్ఎస్ఈలో లిస్ట్ కావాలి
- ఎస్ఎంఈ ఐపీవో సదస్సులో నారా లోకేష్

5



విజయవాడలో ఎస్ఎంఈ ఐపీవో ఆల్టర్నేటివ్ ఆప్షన్ ఫర్ గ్రోత్ అవగాహన సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్య సాధనలో ఎంఎస్ఎంఈ ల పాత్ర అత్యంత కీలకం. ఎన్ఎస్ఈ ద్వారా చిన్న కంపెనీలు పెద్ద సంస్థలుగా ఎదిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు కేవలం మూడు సంస్థలు మాత్రమే ఎన్ ఎస్ఈలో లిస్ట్ అయి రూ.100 కోట్ల నిధులు సమీకరించాయి. వచ్చే మూడునెలల్లో కనీసం 100 కంపెనీలు ఎన్ఎస్ఈలో లిస్ట్ అవ్వాలనే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ శాఖ పనిచేయాలని సూచించారు.

చైతన్యరథం

## పొదుపు మంత్రంతోనే

# ఆర్థిక స్థిరత్వం






- ప్రధాని సూచనలు తప్పక పాటిద్దాం
- పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గిద్దాం
- విదేశాలకు వద్దు.. స్వదేశీ పర్యాటకం చేద్దాం
- వర్క్ ఫ్రమ్ హోమ్‌ను ప్రోత్సహిద్దాం
- నాదేశం-నా బాధ్యత ఆలోచన రావాలి
- రెండ్రోజుల్లో ప్రభుత్వ కార్యాచరణ ప్రకటిస్తాం
- విద్య, వైద్యంలో ఏపీ ముందంజలో ఉండాలి
- ప్రతి ముగ్గురిలో ఒకరు ఇక్కడి నుంచే రావాలి
- విశాఖపట్నాన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేస్తాం
- అమరావతిని మేటి నగరంగా తీర్చిదిద్దుతున్నాం
- రెండేళ్లలో ప్రపంచానికి మన క్వాంటం కంప్యూటర్లు
- ఆటోపైలెట్ మోడ్‌లో పరిశ్రమలకు అనుమతులు
- ప్రతి పొలం, ఇంటిలో సోలార్ రూఫ్‌టాప్
- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళిక
- బైసర్ శంకుస్థాపనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): పశ్చిమ ఆసియా యుద్ధం నేపథ్యం లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 8 అంశాలను పాటించా లని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకటి రెండురోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వపరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసి సభలో ప్రసంగించారు. పశ్చిమాసియా యుద్ధం ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలి.. దీనివల్ల విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటి. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది..దీనిని ప్రోత్సహించాలి. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి. దేశం మొత్తం దుబారాను తగ్గించాలి. పెద్దపెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ పెద్ద ఫ్యాషన్‌గా మారింది. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి. విదేశీ పర్యటనలు తగ్గించు కోవాలన్న ప్రధాని సూచనలను పాటిద్దాం. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. ప్రజలు విదేశాలకు వెళ్ల డం కంటే స్వదేశంలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. సెలవు వస్తే విదేశాలకు వెళుతున్నారు. అంతకంటే మంచి ప్రదేశాలు మన దేశంలో ఉన్నాయి. మన రాష్ట్రంలో అరకు, పాపికొండలు, గండి కోట వంటి ప్రదేశాలు ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుంది. నాదేశం-నా బాధ్యత అనే ఆలోచన ప్రజలంతా చేయాలని సూచించారు.

### విద్య, వైద్యంలో తిరుగులేని స్థానం

పరిశ్రమలకు, సంస్థల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత తమది..నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలా పాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామిక వేత్తలదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్ తిరుగు లేని స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోని ప్రతీ ముగ్గురు డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలని సూచించారు.

వచ్చే ఏడాది ఇదే రోజున ప్రారంభం కావాలి

సంస్థలకు శంకుస్థాపనలతో పాటు వేగంగానూ ప్రారంభోత్స వాలు కావాలి. 2027లో ఇదేరోజున అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి ప్రారంభం కావాలి. ప్రజలకు సేవ చేసేందుకు భాస్కరరావు కిమ్స్ ఏర్పాటు చేశారు. చిన్నస్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి రూ.30 వేల కోట్ల ఆస్తిగా మారింది. ఎంటర్ ప్రెన్యూర్‌గా మారితేనే దేశానికి, రాష్ట్రానికి సంపద సృష్టికి అవకా శం ఉంటుంది. అమరావతి అభివృద్ధి కావాలంటే చాలామంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. గతంలో హైదరాబాద్‌లో చాలా తక్కువ ఆస్పత్రులు హోటళ్లు మాత్రమే ఉండేవి. సీఐఐ సదస్సులు పెట్టేందుకు కనీసం కన్వెన్షన్ సెంటర్లు కూడా ఉండేవి కావు. నాడు తీసుకున్న అభివృద్ధి చర్యలతో ఇప్పుడు దేశానికే మెడికల్ హబ్‌గా హైదరాబాద్ తయారైందని పేర్కొన్నారు.

### యువతకు లక్ష ఉద్యోగాల కల్పన

అమరావతి అభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు ముందు కొచ్చిన బైసర్‌ను, కిమ్స్ ఎండీ డాక్టర్ భాస్కర్‌రావును అభినంది స్తున్నాను. విద్య, వైద్యంలో తిరుగులేని స్థాయిలో ఉండేలా 25 కిమ్స్ ఏర్పాటువుతోంది. మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్ష మందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఎదగ నుంది. 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోంది. 250 మెడికల్ సీట్లు, 1,000 నాన్ మెడికల్ సీట్లు, మరో 1,000 మంది ట్రైనీలు తయారుకావాలి. డెంటల్, ఫిజియో థెరపీ వంటి సుమారు 5,000 మందిని నియమించుకునే అవకా శం ఉంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైద్యులతో పాటు నర్సు లు, పారామెడికల్ సిబ్బంది టెక్నీషియన్లు చాలా అవసరం ఉంది. డాక్టర్లు కూడా ఏఐ నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు.

### 23 నెలల క్రితం రాష్ట్రంలో విధ్వంసం

గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అలాంటి అరాచక పాలన నా జీవితంలో చూడలేదు. నేను పిల్లల భవిష్యత్ మాత్రమే చూస్తాను. యువతకు ఉద్యోగాలు ఇవ్వాలనేది నా ఆలోచన. ఇటీవలే గూగుల్ డేటా సెంటర్‌కు భూమిపూజ చేసుకున్నాం. 2028 ఆగస్టకి ముందే నిర్మాణం పూర్తి చేసి ఆపరేషన్ ప్రారంభించాలని సూచించాను. ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ కూడా శంకుస్థాపన చేశాం. 2028 డిసెంబర్‌కు ఫేజ్ 1 సిద్ధం అవుతుందని చెప్పారు.

### ప్రపంచానికి అమరావతి నుంచి క్వాంటమ్ కంప్యూటర్లు

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రాబోతోంది. ఐబీఎమ్, టీసీ ఎస్, ఎల్ అండ్ టీ పనులు ప్రారంభించాయి. డిసెంబర్ నాటికి మన దేశంలో మొదటి క్వాంటమ్ కంప్యూటర్‌కి చిరునామాగా ఏపీ తయారవుతుంది. రెండేళ్లలో ప్రపంచానికి క్వాంటమ్ కంప్యూటర్లు మన అమరావతి నుంచి సరఫరా చేస్తాం. ఇప్పటికే ఓ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ అమరావతిలో ఏర్పాటైంది. త్వరలో 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ సిద్ధం అవుతుంది. ఇరాన్-అమెరికా యుద్ధంతో మన దేశంలో అనేక సమస్యలు వచ్చాయి. పెట్రోలు, గ్యాస్, డీజిల్ కొరత ఏర్పడింది. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయ్యే పరిస్థితి వచ్చింది. విదేశాలపై ఆధార పడకుండా గ్రీన్ ఎనర్జీని ఇక్కడే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ చేపట్టాం. ప్రతి పొలం, ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ లాంటి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసు కోవాలి. గత పాలకులు ప్రజలపై రూ.32 వేల కోట్ల విద్యుత్ భారం వేశారు. ఇప్పుడు విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గించాం. గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే మన ప్రజా ప్రభుత్వంలో చార్జీలు పెంచలేదు. భవిష్యత్‌లో పెంచబోమని స్పష్టం చేశారు.

### ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యారోగ్య శాఖకు రూ.20 వేల కోట్లు కేటాయించాం. చాలా దేశాల్లో వృద్ధాప్య సమస్య ఉంది. వైద్యుల కంటే నర్సుల కు, పారామెడికల్ సిబ్బందికి డిమాండ్ ఉంది. ఈ రంగంలో నైపుణ్యాలు పెంచుకోవాలి. ఏ దేశంలో ఎక్కువ డిమాండ్ ఉంటుందో అక్కడికి వెళ్లి సేవలు అందించేలా ఆయా దేశాల భాషను నేర్చుకోవాలని కోరుతున్నాను. బైసర్ సంస్థ దృష్టి పేరిట ఏఐ ఆధారిత కంటి అద్దాలు అందించారు. తద్వారా దృష్టి లోపం ఉన్న అంధులు సొంతంగా పనిచేసుకునే అవకాశం వస్తుంది. ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. సంజీవని ద్వారా డిజిటల్ వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చాం. కిమ్స్ సంస్థ వైద్యంతో పాటు ప్రివెంటివ్ హెల్త్ కేర్ అందించేలా చర్యలు చేపట్టాలి. అమరావతిలో వైద్యసేవల కోసం దేశ, విదేశాల నుంచి వచ్చే వారికి విమానాశ్రయం, హోటళ్లు లాంటి సదుపాయాలు ఉండాలని తెలిపారు.

### విశ్వనగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోంది

రాష్ట్రం కోసం రాజధాని కోసం భూములిచ్చిన రైతుల భవిష్య త్‌కు అండగా ఉంటాం. రెండో దశలో భూసమీకరణ ద్వారా అమరావతిని భవిష్యత్ నగరంగా నిర్మిస్తాం. 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వేస్తాం. వెస్ట్ బైపాస్ లాగే మరో 10 నుంచి 15 పైౖ ఓవర్లు కృష్ణానదిపై రావాలి. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి తయారవుతుంది. అమరావతితో పాటు విశాఖను కూడా విశ్వనగరంగా అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమలో ఈ నెల 15 తేదీన డిఫెన్స్ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేస్తున్నాం. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా, టెక్నాలజీ హబ్‌గా మారుతుంది. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాం. వీటి ద్వారా 24 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. లక్ష మంది ఉద్యో గులను మెడికల్ ఫీల్డ్‌లో తయారు చేయగలిగితే ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

# సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణకు ప్రణాళిక

- గోల్డెన్ అవర్‌లో ఫండ్ రికవరీపై దృష్టి
- నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించాలి
- ఎంఏహెచ్ ఏఐ వంటి టూల్స్ వినియోగం
- ఆధార్ సహా బయోమెట్రిక్స్‌తో అరికట్టాలి
- ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించాలి
- ఆర్థిక మోసాలపై నియామవళి రూపకల్పన
- సైబర్ నేరాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నేరాల ద్వారా బాధితుల సొమ్మును రాబట్టేందుకు గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ టెక్నాలజీలపై దృష్టి పెట్టాలని పోలీసు అధికారులు, బ్యాంకింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. సచివాలయంలో బుధవారం సైబర్ నేరాల్లో తక్షణ స్పందన– ఏపీలో నియంత్రణా వ్యవస్థలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఆర్థిక నేరాలకు పాల్పడే సైబర్ నేరగాళ్లు ఇతరుల బ్యాంక్ ఖాతాలను వినియోగించకుండా చేపట్టే చర్యలు, గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ, ఏపీ సైబర్ పాలసీ తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. ఏపీలో సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు జరగకుండా బ్యాంకులు తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై రిజర్వు బ్యాంకును సంప్రదించాలని సీఎం సూచించారు. ఆర్థిక, సైబర్ నేరాల్లో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ పెద్దఎత్తున జరుగుతున్నాయనే అంశంపై కొన్ని సూచనలు చేశారు. ఆధార్ ఆథంటికేషన్, కేవైసీ లాంటివి లేకుండా షెల్ కంపెనీలను కొందరు ప్రారంభిస్తున్నారని.. ఇలాంటి ఘటనలపై అధ్యయనం చేయాలని సూచించారు. బ్యాంకర్లు, పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో ఆన్‌లైన్ ఆర్థిక మోసాల విషయంలో ఓ నియామవళిని సిద్ధం చేయాలని నిర్దే శించారు. అనుమానిత మ్యూల్ బ్యాంకు ఖాతాలను ఫ్లాగ్ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సైబర్, ఆర్థిక నేరాల్లో ఖాతాదారుల ప్రయోజనాలు రక్షించేలా చర్యలు తీసుకోవా లని సీఎం సూచించారు.

### సైబర్ ఫ్రాడ్స్ నుంచి రక్షణకు టెక్నాలజీ టూల్స్

యూపీఐ పేమెంట్స్ ద్వారా మిలియన్ల సంఖ్యలో ఆర్థిక లావాదేవీలు క్షణాల్లో జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ అంశంపై మరింతగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అంశంపై మరిన్ని సాంకేతిక పరమైన నూతన ఆవిష్కరణలు రావాల్సి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ఏపీటీఎస్ ముఖ్య భూమిక పోషించాలని.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో టెక్నాలజీలను అధ్యయనం చేయాలని సూచించారు. అన్ని బ్యాంకులు వారాంతాల్లో పెద్ద మొత్తంలో జరిగే ఆర్థిక లావాదేవీలపై దృష్టిపెట్టాలని సూచించారు. కొన్ని నిబంధనలు మార్చు కునే విషయంలో రిజర్వు బ్యాంకును సంప్రదించాలని పేర్కొన్నారు. రిజర్వు బ్యాంకు తీసుకువచ్చిన మ్యూల్ ఆకౌంట్ హంటర్ ఏఐ వంటి టూల్స్‌ను నకిలీ ఖాతాలను గుర్తించేందుకు వినియోగించాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి ఓ నిర్దిష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో పాటు సైబర్, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ఏపీ సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్‌తో రక్షణ

ఏపీలో సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి 9.29 లక్షల కాల్స్ బాధితుల నుంచి 1930 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదులు వచ్చినట్టు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వివరించారు. సైబర్, ఆర్థిక నేరాల బారినపడి ఏపీలో ఇప్పటివరకూ రూ.652 కోట్ల ను బాధితులు కోల్పోయినట్టు తెలిపారు. సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం–బ్యాంకర్లతో కలిసి రూ.116 కోట్ల పైచిలుకు మొత్తాన్ని సైబర్ నేరగాళ్లకు చేరకుండా కాపాడగలిగామని స్పష్టం చేశారు. పిషింగ్, విషింగ్, క్రెడిట్, డెబిట్ కార్డు మోసాలు, ఆన్‌లైన్ లోన్ ఫ్రాడ్స్ సహా డిజిటల్ అరెస్టుల్లో బాధితులు సొమ్మును కోల్పోతు న్నట్టు అధికారులు తెలిపారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణ కోసం రాష్ట్రస్థాయిలో సీఐడీ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పనిచేస్తోందని వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతిలలో సైబర్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. మరోవైపు ఏపీలో సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా డేటాకు రక్షణ కల్పిస్తున్నామని ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సీఎంకు వివరించారు. ఈ సమీక్షకు మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కెపీసీ గాంధీ, రిజర్వు బ్యాంకు సహా వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నరసన్నపేటలో సీఎం పర్యటనకు ఏర్పాట్లు

**16న 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమం**



నరసన్నపేట(చైతన్యరథం): నరసన్నపేటలో సీఎం పర్యటనకు సంబంధించి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 16న సీఎం చంద్రబాబు నరసన్నపేటలో 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పాల్గొనున్నారు. జమ్ము జంక్షన్ నుంచి సత్యవరం జంక్షన్ వరకు పట్టణంలో మెయిన్‌రోడ్డు మీదుగా పర్యటించను న్నారు. చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి ప్లాస్టిక్ రీసైక్లింగ్ యంత్రాన్ని ప్రారంభిస్తారు. అలాగే ప్రజలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. 20 వార్డుల్లో తడిచెత్త పొడిచెత్త వేరు చేసి గ్రీన్ అంబాసిడర్‌కు అందించే విధానంపై అవగాహన కల్పించా రు. కొంతమంది వ్యాపారులు రోడ్డుపై చెత్తవేయడంతో దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయించారు. మెయిన్ రోడ్డు డివైడర్‌పై మొక్కలు నాటారు. ఇరువైపులా శుభ్రం చేశారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. అన్నిశాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. స్వచ్ఛ నరసన్నపేట దిశగా అధికారులు పనిచేయాలని తెలిపారు.

# త్వరలో డేటా డ్రివెన్ గవర్నెన్స్‌కు శ్రీకారం

- పక్కాగా గణాంకాల సేకరణ..అంచనాలు
- సామర్థ్యం పెంపుతోనే పటిష్ట ఆర్థిక వ్యవస్థ
- ట్రాక్ చేయని సూచికలనూ గుర్తించాలి
- మండల స్థాయి వరకు ఉద్యోగులకు శిక్షణ
- మూడునెలల పాటు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం
- ప్రణాళిక శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత పటిష్ట పరిచేందుకు వ్యవస్థలో సామర్థ్యం పెంపు జరగాలని, ఇందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. 15 శాతం వృద్ధి సాధించడం ద్వారా స్వర్ణాంధ్ర–2047 లక్ష్యాలను చేరుకోగలమని, ఇందుకు వేగంగా గణాంకాలను సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు సిబ్బందికి 3 నెలల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. జీఎస్డీపీ అంచనాలను సంప్రదాయ విధానంలో కాకుండా రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా రూపొం దించేలా శిక్షణ అందించాలని సూచించారు. సచివాలయంలో బుధవారం ప్రణాళిక శాఖపై సమీక్ష నిర్వహించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో డేటా డ్రివెన్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుడతామని తెలిపారు. సమీక్షలో జీఎస్డీపీ కెపాసిటీ బిల్డింగ్, ఏఐ ఆధారిత ఆర్థిక విశ్లేషణ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ప్రధాన సర్వేలు, జిల్లా–మండల స్థాయి అధికారులకు శిక్షణ, కేపీఐల ఆడిటింగ్ అనుసంధానం వంటి అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు.

***ఏఐ ఆధారిత ఆర్థిక విశ్లేషణ***

ప్రస్తుతం రాష్ట్ర జీఎస్డీపీ అంచనాలు మూడు నెలలకు, ఏడాది కాలానికి రూపొందిస్తున్నారని, దీంతో ఆర్థిక స్థితిగతులపై తక్షణ అవగాహన సాధ్యం కావడం లేదని సీఎం అభిప్రాయపడ్డారు. చారిత్రక డేటాపై ఎక్కువ ఆధారపడటం వల్ల విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధిని ప్రతీ నెలా... ప్రతీ జిల్లాలో, ప్రతీ మండలంలో ట్రాక్ చేయగలిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం స్పష్టం చేశారు. ఇందుకోసం జీఎస్డీపీ విధానాన్ని అర్థం చేసుకునేలా, అంచనాలు వేగంగా రూపొందించేలా అధికారులకు, ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలన్నారు. మొత్తం 5 జోన్లు, 28 జిల్లాలు, 175 నియోజక వర్గాలను కవర్ చేస్తూ మూడునెలల పాటు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లు, జోనల్–జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాలు, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్ల తయారీపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ప్రతి నియోజక వర్గం నుంచి ముగ్గురు అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మరోవైపు వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో ఏఐ ఆధారిత ఆర్థిక విశ్లేషణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నట్టు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ప్రస్తుతం ట్రాక్ చేయని సూచికలను గుర్తించాలని సూచించారు.








# విద్య, వైద్యంలో మేటిగా ఆంధ్రప్రదేశ్

నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(బైజల్) వర్సిటీ, మెడికల్ కాలేజీకి బుధవారం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ప్రపంచంలోని ప్రతీ ముగ్గురు డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలి.. ఆంధ్రప్రదేశ్ విద్య, వైద్యంలో తిరుగులేని స్థాయిలో ఉండాలి.. 2027 ఇదే రోజుకు ఆసుపత్రి, యూనివర్సిటీ ప్రారంభం కావాలని ఆకాంక్షించారు.












# ఏపీలో ఆక్వా రైతులను ఆదుకోండి

***ముడిపదార్థాల ధరల నియంత్రించండి - కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ***

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతుల ఇబ్బందులపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరగడంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రొయ్యల ఫీడ్ ధరల పెరుగుదల వల్ల రైతులపై పడుతున్న భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముడిపదార్థాల ధరలను నియం త్రించేందుకు కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆక్వా రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఫీడ్ ధరల పెరుగుదల కారణంగా రైతుల పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని, ఒక్కో టన్ను ఫీడ్‌పై సుమారు రూ.25 వేల వరకు అదనపు భారం పడుతోందని లేఖలో పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రొయ్యల సాగు తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందో ళన వ్యక్తం చేశారు. దేశీయ అవసరాలకు సరిపడా ముడి పదార్థా ల లభ్యత ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరా రు. సోయాబీన్ మీల్, సోయా ఆయిల్ దిగుమతులపై సడలింపులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు అందుబాటు ధరల్లో రొయ్యల ఫీడ్ లభించేలా



చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఫీడ్ ధరల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని లేఖలో పేర్కొన్నారు.

చైతన్యరథం

# ఉద్యోగాల సాధనలో ఎంఎస్‌ఎంఈలే కీలకం

- చిన్న కంపెనీలు ప్రపంచ స్థాయికి ఎదగాలి
- "మేడ్ ఇన్ ఆంధ్ర.. మేడ్ ఫర్ ఇండియా..
- మేడ్ ఫర్ ది వరల్డ్" లక్ష్యంగా అడుగులు
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- 24 లక్షల ఉద్యోగాలు కల్పించే 800 ఒప్పందాలు
- 100 కంపెనీలు ఎన్‌ఎస్‌ఈలో లిస్ట్ కావాలి
- ఎస్‌ఎంఈ ఐపీవో సదస్సులో నారా లోకేష్









విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో 20 లక్షల ఉద్యోగా ల లక్ష్య సాధనలో ఎంఎస్‌ఎంఈల పాత్ర అత్యంత కీలకమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. "మేడ్ ఇన్ ఆంధ్ర - మేడ్ ఫర్ ఇండియా - మేడ్ ఫర్ ది వరల్డ్" లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (చీజు), ఏపీ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సిఐఐ సంయుక్తంగా నిర్వహించిన "ఎస్‌ఎంఈ ఐపీవో-ఆల్టర్నేటివ్ ఆప్షన్ ఫర్ గ్రోత్" అవగాహన సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఎంఎస్ ఎంఈలకు మూలధన మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పిం చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువగళం పాదయాత్రే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యానికి ప్రేరణ. యువగళం పాదయాత్రలో తనకు ఎదురైన ఒక సంఘటన 20 లక్షల ఉద్యోగాల లక్ష్యానికి ప్రేరణగా నిలిచిందని మంత్రి లోకేష్ తెలిపారు. "226 రోజులు, 3132 కిలోమీటర్లు నడిచిన యువగళం పాదయాత్రలో ఎన్నో కుటుంబాల కష్టాలు, ఆశలు, ఆకాంక్షలను దగ్గరగా చూశాను. ఒకరోజు పెనుగొండలో కియా వద్ద సెల్ఫీలు దిగేందుకు దారు ణమైన ఎండల్లో 23 కి.మీ నన్ను జాతీయ రహదారిపై నడిపించా రు. అక్కడే కియా అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న పద్మావతి అనే చెల్లి నాతో కలిసి నడిచింది. కియా, అనుబంధ పరిశ్రమలు రాక ముందు ఆమె గృహిణి. బాగా చదువుకుంది కానీ ఉద్యోగం చేయ లేదు. కియా అనుబంధ సంస్థలు వచ్చిన తరువాత కుటుంబ సభ్యులను ఒప్పించి ఉద్యోగంలో చేరింది. నెలకు రూ.30 వేలు సంపాదిస్తోంది. అప్పటివరకు భర్త మీద ఆధారపడిన ఆమె, ఇప్పుడు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని కూడా చూసుకుంటోంది. ఆమె కథ విన్న తరువాత నాకు ఉద్యోగ కల్పన ఎంత ముఖ్యమో అర్థమైంది. ఆ ఆలోచనల నుంచే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం పుట్టింది. మేము ఇచ్చిన మ్యానిఫెస్టో 'సూపర్ 6' హామీల్లో కూడా మొదటి హామీ 20 లక్షల ఉద్యోగాల కల్పనే. ఈ లక్ష్య సాధన కోసం అందరం పని చేస్తున్నామని పేర్కొన్నారు.

### పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

"గత 23 నెలల్లో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర బ్రాండ్ అంబాసిడర్‌లా ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. ఇప్పటివరకు 800 కీలక ప్రాజెక్టులకు సంబంధించి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు కుదిరాయి. గూగుల్ రూ.1.35 లక్షల కోట్లు, ఆర్సెలార్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చాయి. వాటికి శంకుస్థాపనలు జరిగాయి. రాయల్ ఎన్ఫీల్డ్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి. రాయలసీమలోని పుట్టపర్తిలో ఫైటర్ జెట్ తయారీ కేంద్రం ఏఎంసీఏ ప్రాజెక్టు కూడా ఏపీలో ఏర్పాటు కానుందని వెల్లడించారు.

### గూగుల్ వల్లే క్యారియర్ ఏపీకి వచ్చింది

ప్రతి పెట్టుబడి వెనుక ఒక ప్రత్యేక కథ ఉంటుంది. డేటా సెంటర్లు వస్తే ఉద్యోగాలు ఎలా వస్తాయని చాలా మంది నన్ను ప్రశ్నించారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా డేటా సెంటర్లు ఏర్పాటుకు విశాఖ నగరానికి అనేక కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పటికే గూగుల్ కంపెనీ శంకుస్థాపన జరగగా, మరికొద్ది రోజు ల్లో ఇంకో సంస్థ భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రానుంది. దానికి కూడా మంత్రివర్గం త్వరలో ఆమోదం తెలప నుంది. డేటా సెంటర్ ఎంత ముఖ్యమో అందుకు కావాల్సిన ఎకోసిస్టమ్ కూడా అంతే ముఖ్యం. విశాఖలో గూగుల్ డేటా సెంట ర్ ఏర్పాటు కావడంతోనే రాయలసీమకు క్యారియర్ కంపెనీ వచ్చింది. గూగుల్ డేటా సెంటర్ నిర్వహణకు భారీ స్థాయిలో కూలింగ్ సిస్టమ్స్ అవసరం అవుతాయి. ఆ అవసరాన్ని తీర్చేందు కు క్యారియర్ కంపెనీ శ్రీసిటీలో పెట్టుబడులు పెడుతోంది. దీనినే మల్టిప్లయర్ ఎఫెక్ట్ అంటారు. ఒక పెద్ద పెట్టుబడి వస్తే.. దాని చుట్టూ అనేక అనుబంధ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.

### క్లస్టర్ మోడల్‌తో అభివృద్ధి వికేంద్రీకరణ

మొదటిసారిగా మేము ఎమ్మెల్యేలు, ఎంపీలు అయినా ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కలిసికట్టుగా పని చేస్తున్నాం. 'ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ' ప్రభుత్వ లక్ష్యం. మన ఎకానమీ 200 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని ప్రయత్ని స్తు న్నాం. దాని కోసం క్లస్టర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్ల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాం. రాయలసీమలో ఆటోమొబైల్, రెన్యూవబుల్ ఎనర్జీ, హార్టికల్చర్, కోస్తాంధ్రలో సీబీజీ ప్లాంట్లు, ఆక్వా, అమరావతిలో క్వాంటం టెక్నా లజీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, డేటా సెంటర్లు, మెడికల్ ఎక్విప్‌మెం ట్, ఐటీ రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టాం. నియోజకవర్గానికో ఎంఎస్‌ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

### గూగుల్ ఎంత ముఖ్యమో..ఎంఎస్‌ఎంఈలు అంతే కీలకం

మాకు గూగుల్ ఎంత ముఖ్యమో, రూ.50 లక్షలతో ప్రారంభ మయ్యే ఎంఎస్‌ఎంఈ కూడా అంతే ముఖ్యం. ఆర్సెలార్ మిట్టల్ ఎంత ముఖ్యమో, కోటి రూపాయలతో ప్రారంభమయ్యే చిన్న సంస్థ కూడా అంతే ముఖ్యం. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం సాధించాలం టే ఎంఎస్‌ఎంఈల పాత్ర కీలకం. ఎంఎస్‌ఎంఈలు ఎదుర్కొనే సమస్యలు ప్రభుత్వానికి తెలుసు. అందుకే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తున్నాం. ప్రతి ఎంఎస్‌ఎంఈకి అనుమతుల నుంచి రాయితీల వరకు అన్ని ప్రక్రియలను సరళీకృతం చేస్తున్నాం. ఎంటర్ ప్రెన్యూర్లు ఎక్కడికీ వెళ్లకుండా అన్ని అనుమతులు ఆన్‌లైన్‌లోనే ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలు 20 లక్షలకు పైగా ఉన్నాయి. వాటన్నింటినీ ప్రోత్సహించే బాధ్యత ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రిదే. ఇది సాధ్యం కావాలంటే ఒక వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు కావాలి. ఎంఎస్‌ఎంఈలు అభివృద్ధి చెందితే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వాటి ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. అదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

### ఎన్‌ఎస్‌ఈలో 100 కంపెనీలు లిస్ట్ లక్ష్యం

ఎన్‌ఎస్‌ఈ ద్వారా చిన్న కంపెనీలు పెద్ద సంస్థలుగా ఎదిగే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఎన్‌ఎస్‌ఈలో 723 కంపెనీలు లిస్టై రూ.22,415 కోట్ల నిధులు సమీకరించాయి. అందులో 158 సంస్థలు మెయిన్ బోర్డుకు చేరాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు కేవలం మూడు సంస్థలు మాత్రమే ఎన్‌ఎస్‌ఈలో లిస్ట్ అయి రూ.100కోట్ల నిధులు సమీకరించాయి. వచ్చే మూడు నెలల్లో కనీసం 100 కంపెనీలు ఎన్‌ఎస్‌ఈలో లిస్ట్ అవ్వాలనే లక్ష్యంతో ఎంఎస్‌ఎంఈ శాఖ పనిచేయాలని సూచించారు.

### దేశం చూపు..మన వైపు

ఔత్సాహిక వేత్తల్లో పోటీతత్వం.. పట్టుదల ఉండాలి. మన దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికి రావ డం గర్వకారణం. పారిశ్రామికవేత్తలకు ఏ కష్టం వచ్చినా ఒక మెసేజ్ దూరంలో నేను ఉంటా. రాష్ట్రంలో చిన్న కంపెనీలు ప్రపంచస్థాయి పెద్ద సంస్థలుగా ఎదగాలి. మరిన్ని ఉద్యోగాలు, మరింతమంది పారిశ్రామికవేత్తలు, మరిన్ని విజయగాథలు సృష్టిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎన్‌ఎస్‌ఈ సీఈఓ, ఎండీ ఆశిష్‌కుమార్ చౌహాన్, ఎంఎస్‌ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయులు, కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీ ఎంఎస్ ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో ఎం.విశ్వ, సెబీ, ఎన్‌ఎస్‌ఈ, ఇండోరెంట్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆల్టర్నేట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, స్టీల్ సిటీ సెక్యూరిటీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.





చైతన్యరథం







# అల్లూరి జిల్లాలో లోకేష్‌కు ఘనస్వాగతం

**- పెద్దఎత్తున తరలివచ్చిన గిరిజన ప్రజానీకం**

**- జీసీసీ చైర్మన్ కిడారి వివాహానికి హాజరు**

పాడేరు(చైతన్యరథం): రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. అల్లూరి సీతా రామ రాజు జిల్లా పాడేరు సమీపంలోని తుమ్మరమెట్టలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు కిడారి శ్రావణ్ కుమార్, శ్రీప్రియలను ఆశీర్వదించారు. పెళ్లి వేడుకకు హాజరయ్యేందుకు లగిశపల్లికి చేరుకున్న లోకేష్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. లోకేష్‌ను కలిసేందు కు స్థానిక గిరిజన ప్రజానీకం పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్ వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం వారితో ఫొటోలు దిగారు. మార్గ మధ్యలో వర్తనాపల్లి, నక్కలపుట్టు జంక్షన్లలోనూ తన కోసం నిరీక్షి స్తున్న ప్రజలకు అభివాదం చేసి వారి నుంచి వినతులు తీసుకున్నారు.

















చైతన్యరథం

# ఆతిథ్యం అదిరేలా...





- మహానాడు సన్నాహక సమావేశం
- చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తాం
- ఎటువంటి లోటుపాట్లు రానివ్వం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): సింహపురిలో పసుపు పండుగకు ఏర్పా ట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నెల 27, 28, 29 తేదీల లో జరుగునున్న మహానాడు కమిటీల సన్నాహక సమావేశం బుధ వారం కొడవలూరు మండలం కిసాన్ సెజ్‌లో జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, పొంగూరు నారాయణ, ఫరూక్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, ఆనం రామనారాయణరెడ్డి, వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్దన్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మహానాడు కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించనున్న మహానాడు ప్రత్యేకతలు, కార్యక్ర మాలపై పార్టీ పెద్దలు సమగ్రంగా వివరించారు.

మహానాడు విజ యవంతానికి ప్రతి కమిటీ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఫుడ్ కమిటీ కన్వీనర్‌గా బీసీ జనార్ద న్‌రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తారు. కమిటీ సభ్యులమైన మేమందరం కలిసి భోజన ఏర్పాట్లను అత్యంత మెరుగైన విధానంలో నిర్వహిం చేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. నెల్లూరు జిల్లా ఆతిథ్యా నికి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉంది. మహానాడుకు హాజరయ్యే పార్టీ కుటుంబ సభ్యులు, ఆత్మీయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. భోజన సౌకర్యాలు, తాగునీరు, పరిశుభ్రత అంశాల్లో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటామని వివరించారు. అలాగే మహానాడు ఇతర కమి టీలు ఆయా విభాగాల్లో నిర్వహించాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.















# ఖరీఫ్ రైతులకు శుభవార్త

**- పంటల కనీస మద్దతు ధరలు పెంపు**
**- ఆదాయం పెంచే దిశగా కీలక నిర్ణయం**
**- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు**



అమరావతి (చైతన్యరథం): ఖరీఫ్‌లో రైతాంగానికి కేంద్రం శుభవార్త చెప్పింది. పంటల కనీస మద్దతు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనిపై వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందిస్తూ దేశ రైతాంగ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. 2026-27 ఖరీఫ్ మార్కెటిం గ్ సీజన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు పెంపు రైతులకు భారీ ఊరట నిచ్చే నిర్ణయమని అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసా య రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకుంటున్న నిర్ణయాలు దేశ వ్యాప్తంగా రైతుల్లో నూతన నమ్మకాన్ని పెంచుతున్నాయని తెలిపారు. ఖరీఫ్ పంటల మద్దతు ధర పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2.60 లక్షల కోట్ల భారీ వ్యయాన్ని ఆమోదించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెట్టుబడి ఖర్చుకు కనీసం 50 శాతం లాభం జోడించి ఎంఎస్‌పీ ధరలు నిర్ణయిం చడం రైతులకు నిజమైన భరోసా కల్పించే చర్యగా అభివర్ణించారు. రైతు కష్టానికి తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్న సంకల్పంతోనే పలు పంటల మీరాలను గణనీయంగా పెంచిందని పేర్కొన్నారు. వరి కామన్ రకానికి క్వింటాల్‌కు రూ.72 పెంచి రూ.2441, గ్రేడ్-ఏ వరికి రూ.2461 నిర్ణయించడం రైతులకు లాభదాయక మని తెలిపారు.

జొన్నకు రూ.4073, రాగికి రూ.5205, సజ్జలకు రూ.2900, ఉలవలకు రూ.8200, మొక్కజొన్నకు రూ.2410, నువ్వులకు రూ.10,346, సన్‌ఫ్లవర్‌కు రూ.8343, పత్తికి రూ.8667, వేరుశనగకు రూ.7517 వరకు ఎంఎస్‌పీ పెంపు ప్రకటించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు.

ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వ్యయభారం, ఎరువులు, విత్తనాలు, కార్మిక ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రం లోని రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను పూర్తిస్థాయిలో పొందేలా అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ వ్యవస్థ, మద్దతు ధర అమలు ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతాంగానికి అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కురుబల ఉన్నతి టీడీపీతోనే సాధ్యం

***బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత - బీరయ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠకు హాజరు***



మచిలీపట్నం(చైతన్యరథం): కురుబల ఉన్నతి టీడీపీతోనే సాధ్యమని, వారికి రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబుతోనే వచ్చిందని మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని, కురుబ సామాజికవర్గీయులు తమ బిడ్డలను ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. త్వరలోనే గుడికట్ల పూజారు లకు గౌరవ వేతనాలు అందజేయనున్నట్లు తెలిపారు. బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో బుధవారం జరిగిన కామ్రవతి సమేత బీరయ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి బీసీలకు అండగా నిలిచారు. తన తండ్రి, మాజీ మంత్రి సంజీవరెడ్డి గారి రామచంద్రారెడ్డిని రాజకీ యంగా ప్రోత్సహించారు. ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడమే కాకుండా మంత్రిగా అవకాశాలు ఇచ్చారు. సీఎం చంద్రబాబు క్యాబినెట్‌లో అన్ని శాఖలకు మంత్రిగా పనిచేసిన ఘనత తన తండ్రిదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు ఇచ్చిన హామీలను అమలుచేస్తూ వస్తోందని తెలిపారు. భక్త కనక దాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా శాశ్వత జీవో జారీ చేశామని వివరించారు. తిరుపతిలో కాంస్య విగ్రహ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ సహకారంతో స్థలం మంజూరైం ది. త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు అందించ నున్నాం. కాకులపాడు బీరయ్య దేవస్థానం నిర్మించిన నిర్వాహకు లకు మంత్రి అభినందించారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వ హించి మంత్రిని గజమాలతో సత్కరించారు. ఆలయ ప్రతిష్ఠాపన సందర్భంగా బీరయ్య స్వామి దేవస్థానంలో మంత్రి సవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, పలువురు ప్రజాప్రతి నిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కురుబ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెర్ప్‌లో సంస్కరణలపై మంత్రి కొండపల్లి సమీక్ష

- **మహిళ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం**
- **స్వయం సహాయక సంఘాలకు శిక్షణ**
- **మదర్ హేచరీల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు**
- **విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్లపై చర్చ**



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసే క్రమంలో ఎప్పటికప్పుడు వారి కి కావాల్సిన సహాయ సహకారాలు అందించడంతో పాటు సమ న్వయం చేసుకోవాలని సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబం ధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మంత్రి విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో సెర్ప్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే పలు అంశా లపై మంత్రి చర్చించడంతో పాటు సూచనలు కూడా చేశారు. సెర్ప్‌లోని అన్ని స్థాయిల సిబ్బంది కేపీఐఎస్- కీలక పని తీరు సూచికలు ఖరారు చేయడం, చేతివృత్తులు, కులవృత్తుల వారికి నైపుణ్యం మెరుగుపరుచుకునేలా శిక్షణ యూనిట్ల ఏర్పాటు, తొలి విడతలో 3, 4 జిల్లాల్లో పైలెట్ పద్ధతిలో ఈ కార్యక్రమం చేపట్టా లని నిర్ణయించారు. పాడి పరిశ్రమ ప్రధాన జీవనోపాధిగా ఉన్న అన్ని గ్రామాల్లో పశుగ్రాసం పెంపకం ప్లాట్లను అభివృద్ధి చేయడం తో పాటు ఐదు కంటే ఎక్కువ పాడి పశువులు ఉన్న స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలను గుర్తించి పాల సేకరణ, బాట్లింగ్, సొంత బ్రాండ్ మార్కెటింగ్‌పై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. స్వయం సహాయక సంఘాల మహిళ ల ఇళ్ల వద్ద పెరటి కోళ్ల పెంపకం కోసం మదర్ హేచరీల ఏర్పాటుకు ప్రోత్సాహకాలపై చర్చించారు. ఎంపిక చేసిన మండలాల్లో పొట్టేళ్ల పెంపకం యూనిట్లను ప్రోత్సహించడం, ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద మహిళా సంఘాల సభ్యులందరినీ సంతృప్త స్థాయిలో నమోదు చేయడం, బ్యాంకుల నుంచి డేటా ను సేకరించి సెర్ప్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయడం, నమోదు, క్లెయిమ్‌ల పరిష్కార పర్యవేక్షణ కోసం జిల్లాస్థాయిలో హెల్ప్ డెస్క్‌ల ఏర్పా టుపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు సహకా రం అందించడంతో పాటు మండల సమాఖ్యలు లేదా గ్రామ సంఘాల ద్వారా విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రోత్సహించాలని కూడా నిర్ణయించారు. ఈ సమావేశంలో సెర్ప్ అడిషనల్ సీఈ వో శ్రీరామ్‌నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన**

# క్యాబినెట్ సమావేశం

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రి మండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేసే అవ కాశం ఉంది. ఏపీలోని ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోమ్ అంశం పైనా మంత్రి మండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు. మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,01, 023 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది. విశాఖలో రూ.లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం ఇవ్వనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ గ్రూప్ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయనుంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహన తయారీ పరిశ్రమకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. పలు కీలక సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి ఆమోదం తెలపనుంది.

# ఆటో బోల్తాపడి మహిళకు తీవ్ర గాయాలు

**- 108 సిబ్బంది సత్వర వైద్య సేవలు**




రేగడి (చైతన్యరథం): విజయనగరం జిల్లా రేగిడి మండలం కొండవలస గ్రామ సమీపంలో జరిగిన ఆటో ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. జి. సిగడాం మండలం బతువ గ్రామానికి చెందిన జడ్డు అనసూయమ్మ (50) సోదరుని ఇంటికి ఆటోలో వెళు తుండగా బోల్తా పడింది. ప్రమాద తీవ్రతను గమనించిన స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. రేగిడి ఆముదాలవలస 108 అంబులెన్స్ సంఘటనాస్థలానికి హుటాహుటిన చేరుకుంది. ఈఎంటీ మీసాల ఈశ్వరరావు, పైలట్ గర్భపు నారాయణరావు బాధితురాలికి అక్కడికక్కడే అత్యవసర ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆమెను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు. ప్రమాద సమయంలో 108 సిబ్బంది చూపిన సమయస్ఫూర్తిని, వేగంగా స్పందించిన తీరును స్థానికులు, బాధితురాలి కుటుంబసభ్యులు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ సకాలంలో వైద్యం అందేలా చూడటంలో 108 సేవలు ఎంతో కీలకమని మీడియా ప్రతినిధులకు తెలియజేశారు.

# సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



- కాన్వాయ్ వాహనాలు 50 శాతం తగ్గింపు
- మంత్రులు, వీఐపీలకూ అమలుకు చర్యలు
- డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లకు ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటనల సమయంలో తన కాన్వాయ్‌లో ఉండే వాహ నాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవ హరించాలనే ఉద్దేశంతో ఈ ఆదేశాలు ఇచ్చారు. డీజీపీ, ఇంటెలి జెన్స్ చీఫ్‌తో జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుంటూనే అనవ సర వాహనాల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌కే పరిమితం కాకుండా మంత్రులు, ఇతర వీఐపీలు కూడా సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అన్నిస్థాయిల్లో 50 శాతం వాహనాల తగ్గింపు అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ వ్యవస్థలో పొదుపు సంస్కృతి పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

### క్యాబినెట్‌లో మరిన్ని కీలక నిర్ణయాలు

కాన్వాయ్ వాహనాల తగ్గింపుతో పాటు ప్రభుత్వ ఖర్చుల నియంత్రణ, ఇంధన పొదుపు, పరిపాలనా వ్యయాల తగ్గింపు వంటి అంశాలపై ఇప్పటికే అధికార స్థాయిలో కసరత్తు ప్రారం భమైంది. ఈ అంశాలపై గురువారం జరిగే క్యాబినెట్ సమావేశంలో విస్తృత చర్చించే అవకాశం ఉంది. మరిన్ని కీలక విధాన నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉంది.

గన్నవరంలో పుణె ఇండిగో విమానం

## 187 మందితో అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్‌లో అనుకూలించక ఇక్కడ..



కృష్ణా జిల్లా (చైతన్యరథం): గన్నవరం ఎయిర్‌పోర్టులో పుణె ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. పుణె నుంచి హైదరాబాద్‌కు 187 మంది ప్రయాణికులతో విమానం బయలు దేరింది. అయితే హైదరాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యేందుకు పరిస్థితులు అనుకూలించలేదు. దీంతో ఎయిర్ పోర్టు పరిసర ప్రాంతాల్లో చాలాసేపు గాలిలోనే చక్కర్లు కొట్టింది ఇండిగో విమా నం. అయినా వాతావరణ పరిస్థితులు ఏమాత్రం అనుకూలించ కపోవడంతో పైలట్ విమానాన్ని గన్నవరం విమానాశ్రయం వైపునకు మళ్లించారు. అక్కడికి చేరుకున్న అనంతరం అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఏం జరుగుతుందో అర్థం కాని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చివరికి సురక్షితంగా విమానం కిందకు దిగడంతో అంతా ఊపి రి పీల్చుకున్నారు. కాగా, సుమారు రెండు గంటలుగా గన్నవరం ఎయిర్‌పోర్టు రన్‌వేపైనే పుణె ఇండిగో విమానాన్ని అధికారులు నిలిపివేశారు.

## డ్రైవర్ హత్య కేసులో అనంతబాబు బెయిల్ రద్దు

రాజమండ్రి(చైతన్యరథం): డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రాజమండ్రి ప్రత్యేక న్యాయస్థానం రద్దు చేసింది. హత్యకేసులో నలుగురు సాక్షులను ఆయన ప్రలోభపెట్టారు. తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపుతానని బెదిరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు ఏప్రిల్ 24న అనంతబాబును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. హత్యకేసులో బెయిల్‌పై ఉంటూ సాక్షులను బెదిరించడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. అవన్నీ ఆధారాలతో నిరూపణ కావడం తో బెయిల్ రద్దు చేసింది. పోలీసుల తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు వాదనలు వినిపించారు. బెయిల్ రద్దుతో హత్య కేసు విచారణ పూర్తయ్యే వరకు అనంత బాబు జైలులోనే ఉండనున్నారు. ఈ నెల 20 నుంచి డ్రైవర్ సుబ్రమణ్యం హత్యకేసు రెగ్యులర్ విచారణ ప్రారంభించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది.

# ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం

- భారత్‌నెట్ అమలుకు చారిత్రాత్మక ఒప్పందం
- గ్రామ పంచాయతీలకు హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్
- సేవలు విస్తరించేందుకు భారీ ప్రణాళికలు
- ఏపీకి రూ.2,432 కోట్ల నిధులు మంజూరు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ కనెక్టివి టీని మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. భారత్ నెట్ అమలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, బీఎస్ఎన్ఎల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను విస్తరిం చేందుకు భారీ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో సవరించిన భారత్‌నెట్ ప్రోగ్రామ్ అమలుకు కేంద్ర ప్రభుత్వం రూ. 2,432 కోట్ల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ నిధులు డిజిటల్ భారత్ నిధి (డీబీఎన్) ద్వారా విడుదల కాను న్నాయి. ఈ ప్రాజెక్టు అమలుతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతా ల్లో ఇంటర్నెట్ సేవలు వేగవంతం కావడంతో పాటు టెలికాం మౌలికవసతులు మరింత బలోపేతం కానున్నాయి. కొత్త ఒప్పం దం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని 13,426 గ్రామ పంచాయ తీలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించనున్నారు. ఫైబర్ నెట్ నెట్‌వర్క్‌ను విస్తరించడం ద్వారా గ్రామీణ ప్రజలకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నా యి. ప్రత్యేకంగా విద్య, వైద్యం, వ్యవసాయం, ఈ-గవర్నెన్స్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత సులభంగా చేరేలా ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుంది.

### మారుమూల గ్రామాలకు కనెక్టివిటీ

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న 3,942 గ్రామా లకు 'ఆన్-డిమాండ్ కనెక్టివిటీ' సౌకర్యం కల్పించనున్నారు. ఇప్పటివరకు సరైన నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ప్రత్యేక సాంకేతిక వ్యవస్థలను వినియో గించనున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు మరింత వేగంగా విస్తరించే అవకాశం ఏర్పడింది. ఈ ప్రాజెక్టు అమల్లో కేంద్ర టెలికాం శాఖ, బీఎస్ఎన్ఎల్‌తో పాటు ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వానికి చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌బ్యాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ కీలక భాగస్వామ్య సంస్థలుగా వ్యవహరిం చనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రాంతా లకు నాణ్యమైన డిజిటల్ సేవలను అందించడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యంగా ఉంది.

### గ్రామాల్లో విద్య, వైద్యం సేవలకు ఊతం

భారత్‌నెట్ ప్రాజెక్టు అమలుతో గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ విద్యా సేవలు మరింత విస్తరించనున్నాయి. విద్యార్థులు డిజిటల్ క్లాసులు, ఆన్‌లైన్ కోర్సులు, వర్చువల్ లెర్నింగ్ సదుపాయాలను సులభంగా వినియోగించుకోగలరు. అలాగే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో టెలీమెడిసిన్ సేవలు అందుబాటులోకి రావడంతో వైద్య సేవలు కూడా మరింత చేరువ కానున్నాయి. ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్ ద్వారా పొందేందుకు ఈ-గవర్నెన్స్ వ్యవస్థకు కూడా ఇది బలాన్నిస్తుంది.

### ఫైబర్ నెట్ బలోపేతానికి కీలక అడుగు

రాష్ట్రంలో ఇప్పటికే అమల్లో ఉన్న ఫైబర్ నెట్ సేవలను మరింత బలోపేతం చేయడమే ఈ కొత్త ఒప్పందం ముఖ్య ఉద్దేశంగా ఉంది. ప్రతి గ్రామానికి మాత్రమే కాకుండా ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ చేరేలా దశలవారీగా చర్యలు చేపట్టనున్నా రు. ఇంటర్నెట్‌ను మౌలిక అవసరంగా మార్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును కీలకంగా భావిస్తోంది. భారత్‌నెట్ ఒప్పందంతో రాష్ట్రంలో డిజిటల్ విప్లవానికి మరింత వేగం కానుంది.

# నేడు అనంతలో లోకేష్ పర్యటన

- రాంనగర్, శ్రీనగర్ కాలనీల్లో పసుపు తోరణాలు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- భద్రతపై జిల్లా ఎస్పీ జగదీష్ నేరుగా సమీక్ష

అమరావతి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. సాయంత్రం 4 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. 5.25 గంటలకు ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసు పత్రిని సందర్శిస్తారు.

6.10 గంటలకు మీడియా సమావేశంలో పాల్గొంటారు. రాత్రి 7.30 గంటలకు అనంతపురం శ్రీనగర్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన వేదికలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు. బుధవారం ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎస్పీ తదితర కూటమి నాయకులు పరిశీలించారు.





## కుల ఘర్షణలు, మత విద్వేషాలు సృష్టించడమే

# వైసీపీ ప్రధాన లక్ష్యం

- ఆ పార్టీ విద్వేష రాజకీయాలకు కాలం చెల్లింది
- 151 నుంచి 11 స్థానాలకు పడిపోయినా జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు లేదు
- అధికారంలో ఉన్న ఐదేళ్లు లేని 'అల్మాస్ సర్కిల్' పేరు మార్పు ఆలోచన ఇప్పుడెందుకొచ్చిందో!
- మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఆయన అనుచరులే కడప ఘర్షణలకు మూలకారకులు
- మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసమే ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న వైసీపీ
- మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్

మంగళగిరి (చైతన్యరథం): 'రాష్ట్రంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి విధ్వంసకర రాజకీయాలకు పాల్పడిన వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పి సరిగ్గా రెండేళ్లు పూర్తయ్యింది. 151 స్థానాల నుంచి 11 స్థానాలకు దిగజార్చినా జగన్మోహన్‌రెడ్డి వైఖరిలో మార్పు రాలేదు. అధికారం కోల్పోయిన నాటి నుంచి నేటి వరకు కుట్రలు, గొడ్డలి రాజకీయాలను ప్రోత్సహిస్తూనే ఉన్నారు' అని మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ. షరీఫ్ తీవ్రంగా విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కడపలో నెలకొన్న పరిస్థితులపై కీలక అంశాలను ప్రస్తావించారు. 'కడప నగరం మత సామరస్యానికి నిలయం. దేవుని గడప వేంకటేశ్వరస్వామి ఆలయం, అమీన్‌పీర్ దర్గా, చారిత్రక చర్చి ఉన్న ఈ పవిత్ర భూమిలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు సోదరభావంతో మెలుగుతున్నారు. ఇటువంటి ప్రాంతంలో రాజకీయ లబ్ధి కోసం మత ఘర్షణలు సృష్టించడం దుర్మార్గం. ఈ నెల 9వ తేదీన కడపలోని ప్రధాన కూడలి అయిన 'అల్మాస్ సర్కిల్' వద్ద జరిగిన ఘటనలు దురదృష్టకరం. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపికి అల్మాస్ సర్కిల్ పేరు మార్చాలన్న ఆలోచనే రాలేదు. కడప కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్, మెజారిటీ కార్పొరేటర్లు వారి పార్టీ వారే ఉన్నా, అప్పుడు లేని ప్రతిపాదనను ఇప్పుడు తెరపైకి ఎందుకు తెచ్చారు? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న వేళ, కార్పొరేషన్ పదవీ కాలం ముగిసే తరుణంలో 'టిప్పు సుల్తాన్' పేరును ప్రతిపాదించడం కేవలం రాజకీయ దురుద్దేశమే. అభివృద్ధికి అడ్డుపడటం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం తప్ప వైసీపీకి మరో ఎజెండా లేదు. దిగిపోయేటప్పుడు ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడం వారి పతనానికి పరాకాష్ట. రాష్ట్ర అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్న ఇటువంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మత విశ్వాసాల మధ్య చిచ్చుపెట్టే వైసీపీ వైఖరిని ముస్లింలు సైతం గమనిస్తున్నార'న్నారు.

### మత ఘర్షణలు సృష్టించాలని చూస్తున్నారు...

'రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్రమైన కడప నగరాన్ని అల్లకల్లోలం చేయాలని చూస్తే సహించేది లేదు. ఈ నెల 9వ తేదీన జరిగిన ఘర్షణలు ఆకస్మికంగా జరిగినవి కావు. వైసీపీ నాయకులు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర. మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా, ఆయన అనుచరగణమే ఈ విద్వేషాలకు మూలకారణమని పోలీసుల దర్యాప్తులో తేలింది. మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలనే తపన తప్ప వారికి మరే ఇతర చిత్తశుద్ధి లేదు. వైసీపీ నాయకులకు నిజంగానే పేరు మార్చాలనే కోరిక ఉంటే వారి ఐదేళ్ల అధికారంలో ఎందుకు చేయలేదు? లేదంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రజల మద్దతు కోరాలి. అలా కాకుండా, అమాయకులను రెచ్చగొట్టి, రోడ్డు మీదకు తెచ్చి రెండు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించడం హేయమైన చర్య. ఒక సర్కిల్ పేరు మార్చాలన్నా లేదా ఏదైనా నిర్ణయం



తీసుకోవాలన్నా ఒక పద్ధతి ఉంటుంది. స్థానిక సంస్థలు, అధికారులు చర్చించి ప్రభుత్వానికి నివేదించాలి. కానీ, ఒక సున్నితమైన అంశాన్ని పట్టుకొని బల ప్రదర్శన ద్వారా సాధించుకోవాలనుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం. నాయకులు వేసిన కుట్రలో పడి ఇరు వర్గాల వారు నినాదాలు చేసుకోవడం, రాళ్లు రువ్వుకోవడం వల్ల పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వీటిని అదుపుచేసే క్రమంలో పోలీసులకు గాయాలయ్యాయి, పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. ఇందులో ఎందరో అమాయకులు గాయపడటమే కాకుండా వైసీపీ నాయకుల మాటలు విని కేసులో ఇరుక్కుని భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. కడపలో జరిగిన ఈ దుర్ఘటనకు పూర్తి బాధ్యతను వైసీపీ స్థానిక నాయకులే వహించాలి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక వర్గం ఓట్లు దండుకోవాలని చూస్తున్న వీరి దుశ్చర్యలను ప్రజలు గమనిస్తున్నారు. ఈ కుట్రలో పాల్గొన్న పాత్రధారులు, సూత్రధారులపై ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటుంది' అన్నారు.

### కుల, మతాల పేరుతో చిచ్చుపెట్టడం దారుణం

'రాష్ట్రం విడిపోయిన తర్వాత మనం ఎన్నో కష్టాల్లో ఉన్నాం. పెట్టుబడులు రావాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలన్నా రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పంథాలో తీసుకెళ్తుంటే ఓర్వలేక వైసీపీ కుల, మతాల పేరుతో చిచ్చుపెట్టడం దారుణం. ఇక్కడ ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి తావులేదు. 1983లో నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి అయ్యే నాటికి హైదరాబాద్ పాతబస్తీలో నిరంతరం మత ఘర్షణలు జరిగేవి. రాజకీయ అనుభవం లేకపోయినా, ఒకే ఒక్క మాటతో ఆయన పరిస్థితిని మార్చేశారు. "ప్రాణం ఎవరిదైనా ప్రాణమే.. ఆస్తి ఎవరిదైనా ఆస్తే" అని నమ్మిన ఆయన విద్వేషాలను రెచ్చగొట్టే వారిని కఠినంగా శిక్షించారు. ఆనాడు ఆయన తీసుకున్న ఉక్కుపాదం వంటి నిర్ణయాల వల్లే నేడు హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. అధికారం కోసం మత ఘర్షణలు సృష్టించడం కాంగ్రెస్ వారసత్వం. గతంలో చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి దించడానికి పాతబస్తీలో కృత్రిమంగా అల్లర్లు సృష్టించిన చరిత్ర వారిది. ఈనాడు వైసీపీ కూడా అదే బాటలో నడుస్తోంది. రాజకీయ లబ్ధి కోసం, ఒక వర్గం ఓట్ల కోసం అమాయకుల ప్రాణాలతో, ప్రజల విశ్వాసాలతో ఆడుకోవడం వారికి అలవాటుగా మారింది. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం వైసీపీ పన్నిన కుతంత్రాలను కడప ప్రజలు గుర్తించాలి. ఆ పార్టీ నేతలు వేసిన ఉచ్చులో పడి యువత తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దు. కడప నగరంలోని హిందూ, ముస్లిం సోదరులందరూ సంయమనం పాటించాలి. అల్మాస్ సర్కిల్ పేరుకు సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా దానికి ఒక పద్ధతి ఉంటుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు, ప్రభుత్వం అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సరైన నిర్ణయం తీసుకుంటారు. అప్పటివరకు ప్రజలు శాంతి సామరస్యాలతో ఉండాలని కోరుతున్నాను.

### యువత భవిష్యత్తుతో ఆటలాడొద్దు...

'వైసీపీ నాయకుల మాటలు నమ్మి కొందరు యువకులు అతి ఉత్సాహంతో ఈ ఘర్షణల్లో పాల్గొనడం వల్ల వారి జీవితాలు కేసులపాలవుతున్నాయి. రాజకీయ ప్రయోజనాల కోసం అమాయక యువత భవిష్యత్తుతో చెలగాటమాడటం, వారి తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చడం వైసీపీ నేతలకు తగదు. ఈ రకమైన నీచ రాజకీయాలను తీవ్రంగా హెచ్చరిస్తున్నాను. అల్మాస్ సర్కిల్ సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుంది. ప్రజలంతా ప్రభుత్వానికి, అధికారులకు సహకరించి నగరంలో శాంతి నెలకొల్పాలి. మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న కడప ప్రతిష్టను కాపాడవలసిన బాధ్యత మన అందరిపైనా ఉంది. కుట్రదారుల ఆటలు ఇకపై సాగవు. శాంతియుత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే మన లక్ష్యం. ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి అభివృద్ధికి తోడ్పడాలి' అని షరీఫ్ పిలుపునిచ్చారు.

# తిరుపతిని 'గ్లోబల్ టూరిస్ట్ హబ్'గా తీర్చిదిద్దుతాం

- సమీప ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్స్
- ఎకనామిక్ డిస్ట్రిక్ట్‌గా అన్నమయ్య జిల్లా
- నెల్లూరు తీరంలో అంతర్జాతీయ స్టార్ హోటళ్లు
- జూలైలో మైపాడు బీచ్ ఫెస్టివల్ నిర్వహణ
- హార్సిలీ హిల్స్ ఫెస్టివల్ నిర్వహణకు చర్యలు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- పెండింగ్ ప్రాజెక్టులు పట్టాలెక్కించాలని ఆదేశం



తిరుపతి (చైతన్యరథం): ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అంతర్జా తీయ ప్రమాణాలతో కూడిన 'ఐకానిక్ గ్లోబల్ టూరిస్ట్ హబ్'గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక మంత్రి కం దుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో జిల్లా పర్యాటక శాఖ అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. తిరుపతి పరిసర ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను త్వరితగతిన పట్టాలెక్కించాలని సూచించారు. ఇన్వెస్టర్లకు అవసరమైన భూములను కేటాయించ డం, ఇప్పటికే కుదుర్చుకున్న ఎంవోయూల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. ల్యాండ్ బ్యాంక్ వివరాలు, ఎగ్జిస్టింగ్ ప్రాపర్టీస్ మరియు కోర్టు కేసుల స్థితిగతులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీపొట్టి శ్రీరాములు జిల్లాల పర్యాటక ప్రణాళికలను వివరించారు. కేవలం ఆధ్యాత్మికమే కాకుండా అన్నమయ్య జిల్లాను పర్యాటక రంగం ద్వారా ఆర్థికంగా ఎలా బలోపేతం చేయాలనే "ఎకనామిక్ మోడ ల్"పై చర్చించి దిశానిర్దేశం చేశారు. హార్సిలీహిల్స్ ఫెస్టివల్ నిర్వ హణకు చర్యలు తీసుకుంటామన్నారు. నెల్లూరులో అంతర్జాతీయ స్థాయి స్టార్ హోటళ్లు, రిసార్టులు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైపాడు బీచ్ ఫెస్టివల్‌ను జూలైలో నిర్వహిద్దామని తెలిపారు. మైపాడు బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపు వచ్చేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. పర్యాటక రంగంపై ప్రతి మూడు నెలల కోసారి రివ్యూ నిర్వహిస్తామని ప్రకటించారు. నిబంధనలు ఉల్లం ఘించే వారికి తక్షణమే నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకాన్ని చాటేలా అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా పర్యాటక ఉత్సవాలు, ఫెస్టివల్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతుల, వాటిని గడువులోగా పూర్తి చేయ డంపై చర్చించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డివిజనల్ మేనేజర్లు శ్రీనివాసరావు (తిరుపతి), జయదేవ్ (నెల్లూరు), జిల్లా పర్యాటక అధికారులు జనార్దన్‌రెడ్డి (తిరుపతి), నరేంద్ర (చిత్తూరు), నాగభూషణం (అన్నమయ్య), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రాజు, ఆయా జిల్లాల యూనిట్ మేనేజర్లు, ప్రజా సంబంధాల అధికారి రవీంద్రారెడ్డి, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రొయ్యల ఫీడ్ ధరల పెంపు నిలిపివేత

- మంత్రి అచ్చెన్నాయుడు జోక్యంతో నిర్ణయం
- రైతుల కష్టాలపై వ్యాపారం చేయొద్దు
- ఫీడ్ కంపెనీలకు సీరియస్‌గా హెచ్చరికలు
- ఏకపక్ష ధరల పెంపు అంగీకరించమని స్పష్టం
- రైతుల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యమని వెల్లడి
- రేపు మరోసారి ఉమ్మడి సమావేశం నిర్వహణ



అమరావతి(చైతన్యరథం): రొయ్యల ఫీడ్ ధరల పెంపు నిలిపివేతకు ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు నిర్ణయం తీసుకు న్నారు. ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు, రైతు సంఘాలు, అధికారులతో బుధవారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ నిర్ణయాన్నీ కూటమి ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. రొయ్యల ఫీడ్ ధరలను ఒక్కసారిగా పెంచడం వల్ల రాష్ట్రంలోని వేలాది ఆక్వా రైతులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా ఏక పక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని తెలిపారు. ప్రస్తుతం ఆక్వా రంగం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటోందని, ఇలాంటి సమయంలో రైతులపై అదనపు భారం మోపే చర్యలు తీసుకుంటే ప్రభుత్వం ఊరుకోదని హెచ్చ రించారు. రైతుల ప్రయోజనాలు కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో ష్రిమ్ప్ ఫీడ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్పంది స్తూ పెంచిన ఫీడ్ ధరల అమలును తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేశారు. ముడి పదార్థాల ధరలు నిరంతరం పెరుగుతున్న కారణంగా ఫీడ్ ధరల సవరణపై ఆలోచించాల్సి వచ్చిందని తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు, మార్గదర్శకాలను గౌరవిస్తూ ధరల పెంపును వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. రైతులు, ఫీడ్ తయారీ సంస్థలు, అధికారులు పాల్గొనే ఉమ్మడి సమావే శం ఈ నెల 15న నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అందరి అభిప్రాయాలు, సూచనలు పరిగణ నలోకి తీసుకుని రైతులకు నష్టం కలగకుండా పరిశ్రమ కూడా కొనసాగగలిగే విధంగా పరస్పర ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆక్వారంగాన్ని కాపాడేందుకు ప్రభు త్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఏపీఎస్ఏడీయే కో వైస్‌చైర్మన్, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి, మత్స్యశాఖ కమిషనర్‌తో పాటు ఎస్ఐఎఫ్‌టీ, సీఐబీఏ, సీఐఎఫ్ఏ, సీఐఎఫ్‌టీ, మత్స్య విశ్వవిద్యాలయం ప్రతినిధులు, రొయ్యల రైతులు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల దౌర్జన్యంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- తాతల నాటి భూమికి 'ఇనాం' ముద్ర.. న్యాయం చేయాలని వినతి
- అన్నదమ్ముల మధ్య భూవివాదం.. న్యాయం కోసం పోరాటం
- అర్జీలు స్వీకరించిన ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడకు చెందిన రవీంద్రనాథ గుప్తా అర్జీ... మా గ్రామంలోని కదిరి-పుట్టపర్తి ప్రధాన రహదారికి ఉత్తరం వైపున నాకు పూర్వీకుల నుంచి వచ్చిన సర్వే నెం.270-1లో 8.01 ఎకరాల స్థలం, ఇల్లు ఉంది. ఇందులో దశాబ్దాలుగా నివసిస్తున్నాను. నా ఇంటికి పడమర వైపున గతంలో ఉన్న పాత స్నానాల గదులు, టాయిలెట్ల స్థానంలో కొత్త నిర్మాణాలు చేపట్టాను. మార్చి 15వ తేదీ సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో నేను ఇంట్లో లేని సమయం చూసి మా గ్రామానికే చెందిన వైసీపీ నాయకులు టీడీ రఘునాథరెడ్డి, టీడీ కేశవరెడ్డి, ముద్దిరెడ్డి సోమిరెడ్డి, వారి అనుచరులు ఎక్స్‌కవేటరుతో అక్కడకు చేరుకుని నేను నిర్మించుకుంటున్న కట్టడాలను అక్రమంగా, దౌర్జన్యంగా కూల్చివేశారు. ఇంట్లో ఉన్న నా భార్య వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించింది. అయితే సదరు నాయకులు, వారి అనుచరులు కనీసం మహిళ అని కూడా చూడకుండా ఆమెను పక్కకు తోసేసి దుర్భాషలాడుతూ తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేశారు. పునాదులతో సహా స్నానాల గదులను పెకలించి వేసి ఆ స్థలంలో బీభత్సం సృష్టించారు. కావున వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అభ్యర్ధించాడు.

పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన శ్రీనివాసరావు విజ్ఞప్తి... మా గ్రామంలోని సర్వే నెం.491-1 (ఖాతా నెం. 309)లో మాకు 2.05 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని మా తాత కార్లకుంట రఘునాథరావు 1971లోనే కొనుగోలు చేసి సక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ తర్వాత ఆ భూమి మా అమ్మమ్మ పేరు మీదకు వచ్చింది. పూర్తిగా ప్రైవేటు పట్టా భూమి అయినప్పటికీ అధికారులు దీనిని పొరపాటున 22(ఎ) (ఈనాం భూమి) కింద నిషేధిత జాబితాలో నమోదు చేశారు. దీంతో సొంత భూమిపై హక్కులు లేకుండా పోయాయి. గత పదేళ్లుగా తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాము. గ్రామ సభల్లో అనేకసార్లు అర్జీలు సమర్పించాము. ఈ భూమికి సంబంధించి క్రమం తప్పకుండా భూమి శిస్తు చెల్లిస్తున్నాము. మా వద్ద ఉన్న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, అడంగల్, 1-బి వంటి అన్ని ఆధారాలను ఇప్పటికే తహసీల్దారు ఆఫీసులో అందజేశా ము. అయినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదు.

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం డొంకాడ జగన్నాథపురం గ్రామానికి చెందిన మాణిక్యం వినతి... నా తండ్రి సింహాచలం పేరిట దానివానిలక్ష్మీపురం గ్రామ పరిధిలోని సర్వే నెం.42, 43, 50, 52, 64, 58, 60, 62, 66, 68, 80, 86, 90, 95, 96, 132ల్లో మొత్తం 130 ఎకరాల భూమి ఉంది. నా సోదరులైన నానేపల్లి ఎరకయ్య, నానేపల్లి నారాయణ నాకు ఎటువంటి సమాచారం లేకుండా ఆ భూములను ఇతర వ్యక్తులకు అక్రమంగా విక్రయించారు. దీనిపై గతంలో పలుమార్లు కలెక్టర్ కార్యాలయంలోను, తహసీల్దారు కార్యాలయంలోను ఫిర్యాదులు చేశాను. అయినా ఏ అధికారీ సరైన విచారణ జరిపి నాకు న్యాయం చేయలేదు.

వైఎస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం ముత్తుకూరుకు చెందిన సూర్యారెడ్డి విన్నపం... నా తండ్రి కుడవాల శివరామరెడ్డి పేరిట మా గ్రామంలో సర్వే నెం.47/7, 41లో కొంత భూమి ఉంది. దురదృష్టవశాత్తు నా తండ్రి మరణించారు. అనంతరం ఆ భూమిని నా పేరు మీదకు మార్చవలసి ఉంది. ఈ భూమికి సంబంధించి పట్టా మార్పిడి కోసం ఇదివరకే దరఖాస్తు చేసుకున్నాను. నా తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం, ఇతర వారసత్వ పత్రాలు అన్నీ సరిగ్గా ఉన్నాయి. కానీ ఇప్పటివరకు నా పేరిట భూమి బదిలీ కాలేదు.

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన రామకోటేశ్వరరావు అర్జీ... నాకు వేగిరెడ్డిపాడు గ్రామ పరిధిలోని సర్వే నెం.56/1లో రికార్డుల ప్రకారం (పట్టాదారు పాసు పుస్తకం-105 ప్రకారం) 3 ఎకరాల భూమి ఉంది. ఇటీవల అధికారులు సర్వే చేసినప్పుడు కేవలం 2.69 ఎకరాలు మాత్రమే ఉన్నట్టు తేలింది. అంటే 31 సెంట్లు తక్కువగా చూపిస్తున్నారు. దీనిపై నేను ఇదివరకే కలెక్టర్‌కి, తహసీల్దారుకి ఫిర్యాదులు చేశారు. అయినా ఎటువంటి విచారణ జరగలేదు. నాకు న్యాయం చేకూరలేదు.

ప్రకాశం జిల్లా దొనకొండ మండలం పడమర లక్ష్మీపురానికి చెందిన వెంకటేశ్వర్లు అర్జీ... మా గ్రామంలో నాకు 0.82 సెంట్లు పూర్వీకుల నుంచి వచ్చిన ఉమ్మడి ఆస్తి ఉంది. ఇందులో ఐదవ వంతు నాకు వాటాగా వస్తుంది. దానికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ పలుమార్లు వివిధ రూపాల్లో అర్జీలు సమర్పించాను. తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్‌లకు కూడా ఫిర్యాదు చేసినా క్షేత్రస్థాయిలో ఎటువంటి పురోగతీ లేదు. కనీసం సమాధానం కూడా ఇవ్వట్లేదు.

పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన వెంకాయమ్మ అర్జీ.. మా గ్రామంలో సర్వే నెం.బరు 813-జ1 (ఖాతా నెం.7208) లో మొత్తం 97 సెంట్ల భూమి ఉంది. అడంగల్, 1-బి రికార్డుల్లో కేవలం 93 సెంట్లు మాత్రమే నమోదై ఉంది. మిగిలిన 4 సెంట్ల భూమిని కూడా రికార్డుల్లో నమోదు చేయాలని అధికారులను కోరుతున్నాము. సర్వే పూర్తయి, పొరుగు రైతుల అంగీకార పత్రాలు ఉన్నప్పటికీ పది నెలలుగా మేము తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావట్లేదు. అధికారులు ఏదో ఒక సాకుతో కాలయాపన చేస్తున్నారు.

సత్యసాయి జిల్లా కొత్తచెరువుకు చెందిన రత్న వినతి... మాకు మా గ్రామ పరిధిలోని సర్వే నెం.1458-3లో 2.45 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీనిని ప్రభుత్వం వారు 2003లో మాకు డి-పట్టా రూపంలో మంజూరు చేశారు. గతంలో ఈ భూమిపై నేను తీసుకున్న వ్యవసాయ రుణాన్ని ప్రస్తుతం రెన్యువల్ చేయవలసి ఉంది. అయితే బ్యాంకు అధికారులు ఈ భూమికి సంబంధించి ప్రస్తుత స్థితిని ధ్రువీకరిస్తూ రెవెన్యూ అధికారుల నుంచి పత్రాలు సమర్పించాలని కోరుతున్నారు. మేము ఈ భూమిని ప్రభుత్వ షరతులకు లోబడి సాగు చేసుకుంటున్నాము. ఎటువంటి అన్యాక్రాంతం చేయలేదు. మా వద్ద ఉన్న పాత పట్టా పత్రాలను, రికార్డులను పరిశీలించి భూమికి సంబంధించి లోన్ రెన్యువల్ చేసుకోవడానికి అవసరమైన అడంగల్/1-బి లేదా క్లియరెన్స్ సర్టిఫికెట్ మంజూరు చేయండి. పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాం, ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన కార్యకర్తకు ఎంపీ శ్రీ భరత్ పరామర్శ



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం నగరానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త మీసాల అప్పలనాయుడు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైయ్యారు. విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ బుధవారం కార్యకర్త మీసాల అప్పలనాయుడును పరామర్శించారు. ఎండాడలో బాధితుడి ఇంటికి వెళ్లిన ఎంపీ శ్రీభరత్... కుటుంబ సభ్యులను అడిగి వారి యోగక్షేమాలపై ఆరా తీశారు. మానసికంగా దృఢంగా వుండాలని, అప్పుడే ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొగలమన్నారు. మీసాల అప్పలనాయడుకు అండగా ఉంటామని, మెరుగైన చికిత్స కోసం అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మీసాల అప్పలనాయుడు గత 15 సంవత్సరాలుగా పాత 37 వార్డు బూత్ ప్రెసిడెంట్‌గా, నాలుగు సంవత్సరాలు ప్రస్తుత 55 వార్డు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, పార్టీ సీనియర్ కార్యకర్తగా ఆయన సేవలు ఎనలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి బుధవారం పరిశుభ్రతకే ప్రాధాన్యం

**●పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో 'స్వచ్ఛ పథం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



పాతపట్నం (చైతన్యరథం): పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న స్వచ్ఛపథం కార్యక్రమంలో బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. రహదారులు మరియు అంతర్గత రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించి, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, ఇందులో భాగంగా తాను స్వయంగా పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ, రోడ్ల పక్కన ఉన్న వ్యర్థాలను తొలగించే ప్రక్రియలో భాగస్వాములు కావడం విశేషమన్నారు. ప్రతి బుధవారం గ్రామాల్లో "స్వచ్ఛ పథం" రోజుగా పాటించి, పల్లెలను సుందరంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. సేకరించిన చెత్తను తక్షణమే సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి కేవలం మౌలిక సదుపాయాలతోనే కాకుండా, పరిశుభ్రతతోనే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## కనకమహాలక్ష్మీ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఎల్లయ్యకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందన



విశాఖపట్నం (చైతన్యరథం): కనకమహాలక్ష్మీ అమ్మవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కనకమహాలక్ష్మీ దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడిగా నియమితులై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన తిమ్మాపురానికి చెందిన గరికిన ఎల్లయ్య (కింగ్)ను ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సన్మానించి అభినందించారు. పార్టీ కోసం పని చేసినవారికి గుర్తింపు ఉంటుందనడానికి ఎల్లయ్యకు సముచితమైన పదవి లభించడమే నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మత్స్యకార వర్గానికి కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. భీమిలి నియోజకవర్గంలోని వివిధ దేవస్థానాలకు త్వరలో ట్రస్టు బోర్డులు నియమించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, పాసి త్రినాథ్, ఉప్పాడ రాము, వాసుపల్లి ఎల్లయ్య, సాంబ, అమర్ నాథ్, నర్సింగ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల టీడీపీలో 70 కుటుంబాల చేరిక

మాడుగుల (చైతన్యరథం): అనకాపల్లి పార్లమెంటు మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం పొన్నవోలులో 70 కుటుంబాలు వైపీపీ నుంచి టీడీపీలో చేరాయి. వారికి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.




## పాతపట్నం టీడీపీలో 100 కుటుంబాల చేరిక... ఆహ్వానించిన ఎమ్మెల్యే

పాతపట్నం (చైతన్యరథం): పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు సమక్షంలో ఎల్ఎన్ పేట మండలం బొత్తాడసింగి గ్రామానికి చెందిన 184వ ఫోకస్ బూత్‌లో వార్డు సభ్యులు సవర భాస్కరరావు, సవర కాంతారావు, సవర బినోద్, సవర యశోలతో పాటు సుమారు 100 కుటుంబాలకు చెందిన వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీ సిద్ధాంతాలు, స్థానిక నాయకత్వంపై నమ్మకంతో చేరామని వారు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ ఎల్ఎన్ పేట మండల శాఖ అధ్యక్షుడు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, ఫోకస్ బూత్ అబ్జర్వర్ ఇప్పిలి జగదీశ్వరరావు, బూత్ కన్వీనర్, కో-కన్వీనర్లు, క్లస్టర్ కన్వీనర్, యూనిట్ కన్వీనర్ పాల్గొన్నారు.



## మార్కెట్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక అవసరం : ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం (చైతన్యరథం): నగరానికి కీలక వాణిజ్య కేంద్రంగా ఉన్న జ్ఞానాపురం హెూల్‌సేల్ కూరగాయల మార్కెట్ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని ఎంపీ శ్రీభరత్ అన్నారు. బుధవారం జ్ఞానాపురం హెూల్‌సేల్ మార్కెట్‌లో పర్యటించిన ఆయన.. అక్కడ దైనందిన కార్యకలాపాలను పరిశీలించారు. వర్తకులు, కార్మికులు, రైతు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్లో వ్యాపార కార్యకలాపాలు భారీ స్థాయిలో జరుగుతున్నప్పటికీ పార్కింగ్, లోడింగ్, అన్లోడింగ్, రహదారులు, నిల్వ సదుపాయాలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వ్యాపార పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తో మరింత సౌకర్యవంతమైన హోల్సేల్ మార్కెట్ నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం హైవేలకు అనుసంధానం ఉండే ప్రదేశంలో సమగ్ర మార్కెట్ యార్డును అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడి వర్తకులు, వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ఎంపీ తెలిపారు.



## ప్రభుత్వ బడుల ప్రభంజనం... ఉత్తమ విద్యార్థులకు సన్మానం

**●జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి మెడిసిన్ చదువుకై ఆర్థిక సాయం ప్రకటించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**

ఎల్.కోట (చైతన్యరథం): పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా రాణించి అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణమని ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి హర్షం వ్యక్తం చేశారు. గంగుబూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వై. ఉమాపార్వతి 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. బుధవారం ఎల్.కోటలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దంపతులు విద్యార్థిని ఉమాపార్వతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదరికంలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని జిల్లా టాపర్‌గా నిలవడం నియోజకవర్గానికే గర్వకారణమని కొనియాడారు.

**ఉన్నత చదువులకు భరోసా:**

భవిష్యత్తులో మెడిసిన్ చదవాలన్న తన కోరికను ఉమాపార్వతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆమె తక్షణమే స్పందించారు. విద్యార్థిని లక్ష్యానికి అండగా నిలుస్తూ, ఇప్పటి నుంచి మెడిసిన్ పూర్తయ్యే వరకు తన సొంత నిధుల నుంచి ఏటా రూ. 50,000 ఆర్థిక సాయం అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని, ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, కోళ్ల వెంకట రమణ, ఎల్ కోట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గండి శ్రీరామ మూర్తి, గంగూబుడి మాజీ వైస్ ప్రెసిడెంట్ పెదిరెడ్ల ఈశ్వరరావు, కోసూరి అప్పలరాజు, రేగ మాజీ సర్పంచ్ ఎడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రావాడ ఈశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని నేతలు పాల్గొన్నారు.




## టీడీపీ బలోపేతానికి కృషి... పిలుపునిచ్చిన మంత్రి గుమ్మిడి

పాడేరు (చైతన్యరథం): జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. స్థానిక కాఫీ హౌస్‌లో టీడీపీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలన్నారు. క్లస్టర్, బూత్ ఇన్‌చార్జులు గ్రామ స్థాయిలో నిత్యం ప్రజలతో మమేకం కావాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను పార్టీ పెద్దలు లేదా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటేలా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అధిక సంఖ్యలో పంచాయతీలను కైవసం చేసుకునేలా ఇప్పటి నుంచే నేతలు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరావు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, టూరిజం డైరెక్టర్ కేవీ రమేశ్‌నాయుడు, టీడీపీ సీనియర్ నేతలు సోమెలి చిట్టిబాబు, రేగం కొండబాబు, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ నేతలు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.



## భూ సమస్యలకు చెక్... నూతన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం

శ్రీకాకుళం (చైతన్యరథం): గ్రామాల్లో భూ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం.. 'ఒక నెల.. ఒక గ్రామం నాలుగుసార్లు సందర్శన' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి నెలా మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి.. ఆ నెలలో ప్రతి గురువారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సదస్సులు నిర్వహించి.. భూ సమస్యల వినతులను పరిష్కరించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. మొదటి గురువారం భూ సమస్యలపై రైతుల నుంచి వినతులు స్వీకరిస్తారు. రెండో గురువారం ఆ వినతుల పురోగతిని రైతులకు తెలియజేస్తారు. క్షేత్రస్థాయిలో భూములను పరిశీలిస్తారు. మూడో గురువారం భూ సమస్యలను పరిష్కరిస్తారు. రికార్డుల సవరణ, ఈకేవైసీ వంటి వాటిని పూర్తిచేస్తారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## పేదల సొంతింటికి ముహూర్తం ఫిక్స్... ఏపీ పీఎంఏవై గ్రామీణ్ స్కీమ్‌పై గుడ్ న్యూస్



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో సొంతింటి కోసం ఎదురుచూస్తున్న వారి కల నెరవేరే వార్త తెలిసింది. ఏపీ పీఎంఏవై గ్రామీణ్ 2.0 కింద రాష్ట్రంలో కొత్త ఇళ్ల మంజూరుకు సంబంధించి కీలక ప్రకటన వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు విడతల వారీగా ఇళ్లు మంజూరు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రక్రియ ప్రారంభించాయి. మే, జూన్ నెలల్లో మొదటి విడతగా లక్ష ఇళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి.

**ఏపీలో లక్ష ఇళ్లకు గ్రీన్ సిగ్నల్**

ఏపీలో సొంతింటి కోసం అర్హులైన వారు లక్షలాది మంది పీఎంఏవై కింద దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను వీఆర్వో, ఎమ్మార్వో, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ వారీగా పరిశీలించి, అర్హుల జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సుమారు 10 లక్షల మంది ఇంటి కోసం అప్లై చేసుకోగా, పరిశీలించిన అధికారులు దాదాపు 7 లక్షల మందిని అర్హులుగా గుర్తించబడినట్లు తెలుస్తోంది. వీరిలో మొదటి విడతగా లక్ష మందికి AP PMAY Gramin 2.0 కింద సొంతింటిని మంజూరు చేయనున్నారు.

**ఒక్కో ఇంటికి రూ.2.39 లక్షలు**

ఏపీ పీఎంఏవై గ్రామీణ్ 2.0 స్కీమ్ కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలు ఆర్థిక సాయం చేయనున్నారు. ఈ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అందిస్తాయి. ముఖ్యంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి ఈ సాయం అందిస్తాయి. నివేదికల ప్రకారం, కేంద్రం రూ.72 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1.28 లక్షలు, టాయిలెట్ల నిర్మాణానికి అదనపు సాయంతో మొత్తం రూ.2.39 లక్షలు అందించే అవకాశం ఉంది. ఈ ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. దరఖాస్తుదారులు ఆధార్, బ్యాంక్ అకౌంట్ లింక్, భూమి వివరాలు, ఇతర పత్రాల వివరాల్లో తప్పులు లేకుండా చూసుకోవాలి. లబ్ధిదారుల లిస్ట్‌లను గ్రామ సచివాలయంలో ఉంచుతారు.

## కొత్తపేటలో నూకాంబిక అమ్మవారికి నాణెలతో అమ్మవారి అలంకరణ



ఉభయగోదావరి (చైతన్యరథం): ఉభయ గోదావరి జిల్లాలో వైశాఖమాసం సందర్భంగా అక్కడ అమ్మవారిని నాణెలతో అందంగా తీర్చిదిద్దారు. అమ్మవారికి వెండి చీర అలంకరించిన మాదిరిగా నాణెలతో చీర తయారు చేసి అమ్మవారికి అలంకరించారు. నిజానికి ఆషాఢ మాసంలో మాత్రమే జరిగే అలంకరణలకు భిన్నంగా ఈ ప్రాంతంలో మాత్రం వైశాఖ మాసంలో అలంకరణలు నిర్వహిస్తారు. దీంతో నాలుగు రోజులు పాటు అమ్మవారు నాణెములతో అలంకరించబడిన కరెన్సీ రూపంలో దగదగ మెరిసిపోతూ భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు. అమ్మవారిని ఈ వైశాఖ మాసంలో భక్తులు దర్శించుకోవాలని ఆలయ అధికారులు పిలుపునిచ్చారు.

**అద్భుత రూపంలో అమ్మవారు..**

ఆధ్యాత్మికానికి పెట్టింది పేరైన గోదావరిజిల్లాలో విభిన్న సంస్కృతులు ఉంటాయని చెప్పుకోవచ్చు. ఏది ఏమైనా భగవత్ ఆరాధన అంటే అత్యధికంగా గోదావరి జిల్లా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఉంటారు. దీంతో వైశాఖమాసం సందర్భంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో గల శ్రీ నూకాంబిక అమ్మవారి దర్శనం విశేష భరితంగా జరుగుతుంది, అంటే అమ్మవారి రూపమంతా నాణెములతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రతియేటా వైశాఖమాసంలో ఈ విధంగా ధన రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని, ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

## తునిలో ఉద్యోగ మేళా... 68 మంది ఎంపిక : ఎమ్మెల్యే యనమల దివ్య

కోటనందూరు (చైతన్యరథం): కోటనందూరులోని మదర్ డిగ్రీ కళాశాలలో వికాస ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో మొత్తం 165 మంది నిరుద్యోగులు పాల్గొనగా 68 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మరో 15 మంది రెండో విడత పరీక్షలకు ఎంపికయ్యారు. తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు కళాశాల ఛైర్మన్ నాగేశ్వరరావు ధ్రువపత్రాలు అందజేశారు. వికాస మేనేజర్ శర్మ, కళాశాల ప్రిన్సిపల్ రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం అంటేనే బీసీల ప్రభుత్వం : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి సవిత, ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్‌లకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నూతనంగా ప్రతిష్టించిన బీరప్ప స్వామిని వారు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం, దేవస్థాన కమిటీ పెద్దలను, పుణ్య దంపతులను కలిసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలోని కాకులపాడు గ్రామంలో తమ కులదైవమైన బీరప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోరిక మేరకు కుల బాంధవుల కోసం భజన మందిర నిర్మాణానికి టీటీడీ ద్వారా నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. హిందూ ధర్మాన్ని, దేవాలయాల పవిత్రతను కాపాడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్యే కోరిన విధంగా బీసీ హాస్టళ్ల పునరుద్ధరణ పనులు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఈ నియోజకవర్గంలోని హాస్టళ్లను కూడా త్వరలోనే ఆధునీకరించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీల ప్రభుత్వమని ఆమె పునరుద్ఘాటించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ... తమ నియోజకవర్గ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి ద్వారా 15,000 మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, సీఎస్ఆర్ నిధుల ద్వారా శిక్షణ కేంద్రాలు, హెచ్‌సీఎల్ కంపెనీ సహకారంతో హాస్టళ్లలో ఆర్‌ఓ ప్లాంట్లు, టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.

## విద్యాదాత మల్లాడి సత్యలింగ నాయకర్ ఆశయాల్ని కొనసాగిస్తాం : ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ (చైతన్యరథం): విద్యాదాత శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ ఎం.ఎస్.ఎన్ ఛారిటీస్ శిథిలా వ్యవస్థకు చేరుకున్న ప్రహరీ గోడ నూతన నిర్మాణానికి శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఛైర్మన్ కార్తీక్ నాయకర్, నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... వేలాది మంది పేద విద్యార్థులకు విద్యను అందించిన మహోన్నత వ్యక్తి శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ అని, ప్రతి పేదవాడు విద్యను అభ్యసించాలని ఆశయంతో ఆనాడు చారిటీస్ సంస్థను ఏర్పాటు చేసి అనేక పేద విద్యార్థులకు విద్యను అందించడం జరిగిందని, గత వైసీపీ ప్రభుత్వంలో ఎం.ఎస్.ఎన్ చార్టీస్ మైదానంను దుర్వాసనతో కూడిన డంపింగ్ యార్డ్ చెత్తతో మైదానాన్ని ఫిల్లింగ్ చేసి కార్పొరేషన్ నిధులను దోచుకున్నారని, ఆనాడు విద్యార్థుల ఫిర్యాదు చేయడంతో తాను అడ్డుకోవడం జరిగిందని, నేడు కూటమి ప్రభుత్వంలో మైదానాన్ని గ్రావెల్తో ఫిల్లింగ్ చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, శిధిలావ్యవస్థకు చేరుకున్న ప్రహరీ గోడ స్థానంలో సుమారు 65 లక్షల రూపాయలతో నూతన ప్రహారాన్ని నిర్మించడం జరుగుతుందని, ఎం.ఎస్.ఎన్ చార్టీస్ అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్. చారిటీస్ ఛైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్, ఈవో సురేష్, సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, మీడి చారిటీస్ ధర్మకర్త మండల సభ్యులు పిల్ల లక్ష్మీ ప్రసన్నా రాంబాబు, అరదాడి దుర్గా శివ, మూగు చిన్ని రాజు, పిల్లారిశెట్టి దుర్గాప్రసాద్, మండపాక దుర్గాప్రసాద్, నులుకుర్తి సాయి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరు లిఫ్ట్ పనులకు మంత్రి లోకేష్ శ్రీకారం

**●రూ.52 కోట్లతో పునరుద్ధరణ, జూలై 20కల్లా పూర్తి చేసి ఖరీఫ్‌కు నీరందించే లక్ష్యం : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం): గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో దశాబ్దాలుగా రైతుల ఎదురుచూపులకు తెరపడనుంది. తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులకు ఈ నెల 19న రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఈ విషయాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన రూట్ మ్యాప్, ఏర్పాట్లను ఆయన ఇరిగేషన్ ఈ ఈ రాజేశ్వరరావు పెద్దాపురం డి.ఎస్.పి ఎ బి జె తిలక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ: గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాళ్లూరు లిఫ్ట్ సుమారు ఆరు సంవత్సరాలుగా మూలనపడి రైతులకు తీవ్ర నష్టం కలిగించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి, రెండో ఏడాదిలోనే 52 కోట్ల రూపాయలతో లిఫ్ట్ పునర్ వ్యవస్థీకరణకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారని తెలిపారు. నిధులు మంజూరు, టెండర్ ప్రక్రియ పూర్తయ్యాయని, పనులు దక్కించుకున్న మెగా కంపెనీ ప్రతినిధులతో సాంకేతిక అంశాలపై చర్చించి పనులు వేగవంతం చేసేలా ఆదేశాలు ఇచ్చామన్నారు.

**జూలై 20కల్లా పూర్తి:**

శంకుస్థాపన అనంతరం పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి, రాబోయే ఖరీఫ్ సీజన్ జూలై 20వ తేదీకల్లా పూర్తి చేసి తాళ్లూరు, చుట్టుపక్కల గ్రామాల రైతుల పొలాలకు నీరందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా 137.97 లక్షల పనిదినాలు

అయ్యన్నపేట (చైతన్యరథం): జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 137.97 లక్షల పనిదినాలు కల్పించినట్లు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పనిదినాలకు సంబంధించి వేతనాల రూపంలో రూ.310.31 కోట్లు చెల్లింపులు వారి ఖాతాల్లో వేసినట్టు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జనరేట్ చేసిన మెటీరియల్ మొత్తం విలువ రూ. 173.60 కోట్లు కాగా.. జనవరి నెల వరకు రూ.71.67 కోట్లు చెల్లింపులు చేసినట్టు పేర్కొన్నారు. ఇంకా పెండింగ్ ఉన్న రూ. 101.93 కోట్లు త్వరలోనే లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామన్నారు.

చైతన్యరథం

# నిధులు నేను తెస్తా, ప్రజారోగ్యం మాత్రం మీపరిరక్షణే- ఎంపీ కేశినేని చిన్ని

- ●ఎంపీ చిన్ని చొరవతో జిజిహెచ్‌కు నాలుగు వెంటిలేటర్లు
- ●ఎంపీ రాసిన లేఖకు బిడిఎల్ యాజమాన్యం నుండి అనూహ్య స్పందన
- ●జిజిహెచ్‌లో వెంటిలేటర్స్‌ను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రి విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ విభాగాలకు అవసరమైన బయో మెడికల్ పరికరాలు లేకపోవడం వల్ల రోగులు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జీజీహెచ్ సూపర్డెంట్ విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి కొద్దిరోజుల క్రితం లేఖ రాశారు సూపరిండెంట్ లేకకు ఎంపీ కేశినేని చిన్ని స్పందిస్తూ సిఎస్ఆర్ ఫండ్స్ కింద విజయవాడలోని జిజిహెచ్‌కు అవసరమైన బయో మెడికల్ పరికరాలు అందించాలని బీడీఎల్ యాజమాన్యంకు లేఖ రాశారు. ఎంపీ లేఖకు అనూహ్యంగా స్పందిస్తూ బీడీఎల్ యాజమాన్యం 50 లక్షలు మంజూరు చేస్తూ నాలుగు వెంటిలేటర్స్‌ను జిజిహెచ్‌కు ఇవ్వడం జరిగింది. బీడీఎల్ సహకారానికి ఎంపీ చిన్ని కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు పరికరాలు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి జిజిహెచ్ సూపరిండెంట్‌తో మాట్లాడి నిధులు పరికరాలు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ప్రజల ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిదేనని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పరికరాల కొరతపై బీడీఎల్ యాజమాన్యానికి లేఖ రాసిన వెంటనే యాజమాన్యం నుండి విశేషమైన స్పందన రావడమే కాకుండా సిఎస్ఆర్ కార్యక్రమాల కింద 50 లక్షలు మంజూరు చేశారని వాటికి నాలుగు వెంటిలేటర్స్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాయని తెలిపారు.

తాను లేఖ రాసిన వెంటనే స్పందించిన బీడీఎల్ యాజమాన్యానికి ఎంపీ చిన్ని కృతజ్ఞతలు తెలిపారు సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద కానీ దాతల సహకారంతో కానీ ఇంకా అనేక రకాలుగా నిధులు తేవడానికి సిద్ధంగా ఉన్నామని రాబోయే ఐదు ఆరు నెలల్లో మరింత ఎక్విప్మెంట్ ప్రభుత్వ ఆసుపత్రికి రాబోతుందని అన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలన్నిటిని మంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లాలని త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# అధికారులే మీ వద్దకు... సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే తంగిరాల ప్రజాదర్బార్



నందిగామ (చైతన్యరథం): కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. గ్రామ ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పెన్షన్లు, గృహ నిర్మాణం, రేషన్, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత ప్రభుత్వ పాలనలో లక్షల కోట్ల అప్పులతో సంక్షోభంలో పడిందని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు మొగ్గు చూపుతున్నాయని, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు చంద్రబాబునాయుడేనని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామానికి పరిపాలనను తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, అధికారులు మరియు కూటమి నేతలు, స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అశోక్ అగ్రికల్చర్ వర్క్ షాప్ ప్రారంభం**

నందిగామ పట్టణం రామన్నపేట రోడ్డు బైపాస్‌లోని రమణ కాలనీ ఫ్లైఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ అగ్రికల్చర్ వర్క్ షాపును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, విజయ డైరీ డైరెక్టర్ మరియు కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, మరమ్మత్తు సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు.

# యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టండి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో డ్రెయిన్లు, రోడ్లు, విద్యుత్ సరఫరా ట్రాఫిక్ వంటి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా వేగవంతంగా పూర్తి చేసేందుకు మున్సిపల్ శానిటేషన్, విద్యుత్ ఇంజనీరింగ్, ట్రాఫిక్ పోలీసు అధికారులతో కలిసి ఎమ్మెల్యే వివిధ ప్రాంతాల్లో పర్యటించాను. తొలుత జిన్నా టవర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు చేపట్టిన డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడాను. ఈ ప్రాంతం ట్రాఫిక్ రద్దీగా ఉంటుందని, త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించాను. మణిపురం బ్రిడ్జి వెంట సర్వీసు రోడ్డులో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాను. అనంతరం అధికారులతో కలిసి కబడ్డీ గూడెం ప్రాంతంలో పర్యటించాను. అక్కడ డ్రెయిన్ల విస్తరణతోపాటు శ్మశాన వాటికలో వసతుల కల్పనపై చర్చించాను. కొత్తపేటలోని బ్రింద న్యూరో కేర్ వద్ద డ్రెయిన్ నిర్మాణంపై చర్చించాను. అదే సమయంలో ఆటోనగర్ ప్రధాన డ్రెయిన్ నిర్మాణం విషయంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించాను. ఆటోనగర్ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వరకు ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు చెప్పాను. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పక్కా ప్రణాళికతో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని అన్నారు.

# అల్మాస్ పేట అల్లర్ల కుట్రతో బట్టబయలైన వైసీపీ చీకటి రాజకీయం

●రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల ప్రశాంతత, సంతోషాన్ని వైసీపీ భరించలేకపోతోంది : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవం, ఆలోచనలు, దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంతోషం.. ప్రశాంతతకు ఎలాంటి లోటూ లేకుండా చేస్తున్నారు. ఆయన సమర్థ నాయకత్వ ప్రతిభను భరించలేకనే వైసీపీ నాయకత్వం రాష్ట్రంలో అల్లర్లు, ఆందోళనలు సృష్టించాలని చూస్తోంది. కడప జిల్లా అల్మాస్ పేట అల్లర్ల కుట్రకోణం సాక్షిగా వైసీపీ చీకటి రాజకీయం మరోసారి బట్టబయలైంది. సున్నిత అంశాన్ని తమ స్వప్రయోజనాలకు వాడుకొని, రెండువర్గాల మధ్య చిచ్చురేపి లబ్ధి పొందాలని చూసిన వారు, శాంతిభద్రతలతో చెలగాటమాడే ప్రయత్నం చేసిన సంఘవిద్రోహులను ఎన్డీయే ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టదు. సమగ్ర విచారణానంతరం ఘటనకు బాధ్యులైనవారిని, వారికి సహకరించిన వారిని చట్టపరంగా, కఠినంగా శిక్షిస్తుంది. కాలకేయులు, కాలనాగుల పార్టీ వైసీపీ నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని ఎలా కాపాడాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు బాగా తెలుసు. ప్రజల రక్షణ, రాష్ట్ర పరిరక్షణ విషయంలో ఆయన ఎన్నడూ రాజీ పడరు.

**అధికారం కోసం వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనడానికి పూర్వ కుట్రలే నిదర్శనం**

అధికారం కోసం వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనేందుకు గొడ్డలిపోటు.. కోడికత్తి.. గులకరాయి వంటి పూర్వ కుట్ర రాజకీయాలే ప్రత్యక్ష నిదర్శనం. అధికారం కోసం పితృసమానులైన వారిని మట్టుబెట్టడం, ఆస్తికోసం కన్నపేగును, తోడబుట్టిన బంధాన్ని వేధింపులకు గురిచేయడం, పంపకాల్లో తేడాలొచ్చాయని సొంతపార్టీ వారినే కడతేర్చడాన్ని ప్రజలు చూశారు. హత్యా రాజకీయాలతో, వైసీపీది విడదీయరాని బంధం. గతంలో ఐదేళ్లు విధ్వంసంతో రాష్ట్రాన్నిసర్వనాశనం చేసి, ప్రజల్ని రోడ్లపాలు చేసినా, వైసీపీ నేతల కడుపుమంట చల్లారినట్టు లేదు. రాష్ట్రంలో ఎక్కడ, ఏ చిన్న అవకాశం దొరికినా, తమ రాజకీయ ప్రయోజనాలకు దాన్నెలా వాడుకోవాలా అని ఆ పార్టీనేతలు గోతికాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారు. వారి అవినీతి మీడియా కూడా దుష్ప్రచారం తప్ప నిర్భయంగా నిజాలు చెప్పలేని దుస్థితికి దిగజారింది. చివరకు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకునే పారదర్శక నిర్ణయాలపై కూడా దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకుంది. కూటమిపాలనలో కుట్రలు, కుయుక్తులతో లబ్ధి పొందాలనుకుంటున్న వైసీపీ నేతల ఆశలు.... ఎండమావులతో దాహం తీర్చుకోవడం లాంటివే. అవి ఎప్పటికీ నెరవేరవు.. వారి క్రిమినల్ పాలిటిక్స్ రాష్ట్రంలో పనిచేయవు. ప్రజలు నేరాలు, ఘోరాల పార్టీ అయిన వైసీపీ కుటిల రాజకీయాలపై అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.

# ఓవర్ లోడ్ టిప్పర్లపై ఎమ్మెల్యే గళ్హా మాధవి ఫైర్

- ● రోడ్ల పాడు చేస్తూ... ప్రజల ప్రాణాలతో ఆటలాడితే సహించబోమని హెచ్చరిక
- ● భారీ లోడ్ల వాహనాల నియంత్రణపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పరిమితికి మించి అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీలు రోడ్లు పాడు చేస్తూ, ప్రజల ప్రాణాలతో ఆటలాడితే సహించబోమని ఎమ్మెల్యే గళ్హా మాధవి తేల్చిచెప్పారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్హా మాధవి క్యాంప్ కార్యాలయంలో నగరంలో భారీ లోడ్ల టిప్పర్ లారీలు, ఓవర్‌లోడ్ వాహనాల సంచారం, రోడ్ల ధ్వంసం, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై పలు శాఖల అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మైనింగ్ డీడీ చంద్రశేఖర్, ఆర్టీఓ అధికారులు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, ఆర్ అండ్ బీడీఈ, నగరపాలక సంస్థ డీఈలు, ట్రాఫిక్ ఎస్ఐ, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్హా మాధవి అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని ఎస్‌వీఎన్ కాలనీ, అమరావతి రోడ్, పట్టాభిపురం బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో సమయపాలన లేకుండా భారీ లోడ్ల టిప్పర్లు ఇష్టానుసారంగా తిరుగుతున్నాయని, పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారులు కేవలం బోర్డులు పెట్టడం తప్ప కఠిన చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. "టిప్పర్ సామర్థ్యం 22 నుంచి 28 టన్నుల వరకు ఉంటే, 50 నుంచి 60 టన్నుల వరకు లోడ్లు ఎలా తీసుకెళు _న్నారు? ఇది ఎవరి అనుమతితో జరుగుతోంది? ఏ శాఖ పర్యవేక్షణలో ఉంది?" అంటూ ఎమ్మెల్యే అధికారులను నిలదీశారు. రోడ్ల మధ్యలో ఇసుక, కంకర కారుతూ వెళ్లడం వల్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే కోట్ల రూపాయలతో వేసిన బీటీ రోడ్లు భారీ లోడ్ల వాహనాలతో పూర్తిగా ధ్వంసమవుతున్నాయని అన్నారు. "రోడ్లు పాడవ్వడం నిమిషాల పని... వాటిని బాగుచేయడం కోసం నెలలు, సంవత్సరాలు పడుతోంది. చివరికి ప్రజలు ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను తప్పుపడుతున్నారు" అని ఆదేదన వ్యక్తం చేశారు. ఓవర్‌లోడ్ వాహనాలపై చర్యలు తీసుకోవడంలో శాఖల మధ్య సమన్వయం లేకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఒక్క శాఖ మరొక శాఖపై నెట్టేస్తే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి? ప్రజలకు సమాధానం ఎవరు చెబుతారు?" అంటూ ప్రశ్నించారు. అదేవిధంగా నగర పరిధిలో ఖాళీ స్థలాల్లో అక్రమంగా ఇసుక డంపింగ్ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఫిర్యాదులు ఇచ్చినా సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. పలు ప్రాంతాల్లో గుంతలు పూడ్చటం లేదని, నాసిరకం రోడ్డు మరమ్మతులపై కూడా ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ప్రతి సమస్యను ప్రజాప్రతినిధులే గుర్తించి చెప్పాలా? అధికారులు స్వయంగా పర్యవేక్షణ చేయరా?" అని ప్రశ్నించారు.



# సీఎం చంద్రబాబు చొరవతోనే సీమ ప్రాజెక్టులకు కృష్ణా జలాలు

మదనపల్లె (చైతన్యరథం): హంద్రీ-నీవా కాలువల్లో కృష్ణా జల ప్రవాహం ఆగిపోవడంతో పెండింగ్ పనులను పూర్తి చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అనంతపురం, మదనపల్లె సర్కిల్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రధాన కాలువతో పాటు పుంగనూరు, కుప్పం బ్రాంచి కెనాల్‌లో మిగిలిన లైనింగ్ పనులు, ఇతర కాంక్రీటు నిర్మాణాలు పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అడవిపల్లె రిజర్వాయర్ నుంచి మొదలై చిత్తూరు జిల్లా అరగొండ వరకూ సాగే నీవా బ్రాంచి కెనాల్, కొత్తగా చేపట్టే తిరుపతి జిల్లా మూలపల్లె నుంచి చంద్రగిరి, అక్కడి నుంచి కళ్యాణి డ్యామ్‌కు ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలను తీసుకెళ్లే ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. ఇందుకు మొత్తం రూ.1,140 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. వీటికి ప్రభుత్వం నుంచి ఆమోద ముద్ర పడగానే పనులు ప్రారంభం కానున్నాయి. పుంగనూరు బ్రాంచి కెనాల్ మొదలయ్యే కదిరి సమీపంలోని చెర్లోపల్లె నుంచి పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి వరకూ ఎనిమిది కిలోమీటర్ల లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే ఈ మధ్యలో 75 కాంక్రీటు నిర్మాణాలు(స్ట్రక్చరు) ఉన్నాయి. ఇందుకోసం రూ.100 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. అలాగే కుప్పం బ్రాంచి కెనాల్‌లోనూ లైనింగ్ పెండింగ్ పనులు, ఇతర నిర్మాణాలకు రూ.70కోట్లతో అంచనాలు రూపొందించారు. మరోవైపు హంద్రీ-నీవా ప్రధాన కాలువలో రెండోవైపున ఇంతవరకూ నీటి ప్రవాహం మొదలు కాలేదు. ఫలితంగా రాయచోటి సమీపంలోని శ్రీనివాసపురం రిజర్వాయర్, కె.వి.పల్లె మండలంలోని అడవిపల్లె రిజర్వాయర్లు పూర్తయినా కొన్నేళ్లుగా ఖాళీగానే ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించింది.

ఇందులో భాగంగా అనంతపురం హంద్రీ-నీవా సర్కిల్‌లోని 90 కి.మీ., మదనపల్లె సర్కిల్‌లో 70 కి.మీ. మేర ప్రధాన కాలువ అక్కడక్కడ మట్టి పనులు, ఇతర కాంక్రీటు నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చే సీజన్ నాటికి ఈ పనులు పూర్తి చేసి రెండు రిజర్వాయర్లకు అక్కడి నుంచి నీవా బ్రాంచి కెనాల్‌ను పూర్తి చేసి చిత్తూరుకు తాగునీరు సరఫరా చేయాలని ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ప్రధాన కాలువ రెండు ప్యాకేజీలు, అడవిపల్లె నుంచి ప్రారంభమయ్యే నీవా బ్రాంచీ కెనాల్‌ను 120 కి.మీ.ను మూడు ప్యాకేజీలుగా నిర్ణయించారు. ఈ అయిదు ప్యాకేజీలను పూర్తి చేయడానికి రెండు విధానాల్లో ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఇందులో పెండింగ్ పనులతో పాటు లైనింగ్ పూర్తి చేయడానికి రూ.925 కోట్లు, లైనింగ్ కాకుండా ప్రస్తుతానికి నీటినే తీసుకెళ్లడానికి పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.350 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు పంపారు. అయితే లైనింగ్ పనులు పక్కన పెట్టి వచ్చే సీజన్‌కు ఆ రెండు రిజర్వాయర్లకు ఎట్టి పరిస్థితిలోనూ కృష్ణా జలాలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు చెబుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని, రెండో ప్రతిపాదనకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు అనంతపురం సర్కిల్‌లోని 90 కి.మీ.ప్రధాన కాలువలో పెండింగ్ పనులకు సుమారు రూ.500కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.అడవిపల్లె రిజర్వాయర్ నుంచి 120కి.మీ. దూరంలోని చిత్తూరుకు నీవా బ్రాంచీ కెనాల్‌కు సమాంతరంగా ఇప్పటికే పైపులైన్ పనులు పూర్తి చేశారు. ఇక అడవిపల్లె రిజర్వాయర్‌కు కృష్ణా జలాలు రాగానే నీవా బ్రాంచితో పాటు పైపులైన్ ద్వారా చిత్తూరుకు తాగునీటిని సరఫరా చేయనున్నారు. అలాగే నీవా బ్రాంచి కెనాల్ ద్వారా చంద్రగిరి నియోజకవర్గంలోని మూలపల్లెకు నీటిని తీసుకెళ్లనున్నారు. ఇందుకోసం రూ.120 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. చంద్రగిరి నియోజకవర్గంలోని చెరువులు నింపుతూ, తిరుపతి సమీపంలోని కళ్యాణి డ్యామ్‌కు నీటిని నింపేలా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈ పనులను మైనర్ ఇరిగేషన్ అధికారులు చేపడుతున్నారు.

# గొర్రెలు, మేకల సంతలో మెరుగైన సౌకర్యాలు

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరు నియోజకవర్గంలోని మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య చొరవతో నూతనంగా గొర్రెలు, మేకల సంత ఏర్పాటు జరిగింది. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి సంతను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రతి శుక్రవారం సంత నిర్వహించడం జరుగుతోందన్నారు. కానీ ఇప్పటి నుండి రైతులు, పశువుల కొనుగోలు దారులు ఎటువంటి ఇబ్బంది పడకుండా సుదూర ప్రాంతాలకు వెళ్లి గొర్రెలు మేకలు సంతలో కొనుగోలు కు రవాణా, వసతి పరంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని అందువల్ల గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య వైస్ చైర్మన్ డైరెక్టర్లతో చర్చించి ప్రతి బుధవారం గిద్దలూరు మార్కెట్ యార్డులో గొర్రెలు మేకల సంత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇది రైతులకు, పశువుల పెంపకదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సంతకు వచ్చిన రైతులు పశువుల వ్యాపారస్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉదయం అల్పాహారం రాత్రులు భోజనం, వసతి పరంగా చైర్మన్ బైలడుగు బాలయ్య ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. దీన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ లు, వార్డు నాయకులు ప్రముఖులు తదితరులు సంత ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యుడు వేణుతల కాటమరాజు గంగాభవాయిజల దేవస్థానం కమిటీ చైర్మన్ గుమ్మ గంగరాజు గారి మరణ వార్త చాలా బాధాకరం పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో వారి నివాసం దగ్గరికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, కూటమి నాయకులు కార్యకర్తలు

# నెల్లూరులో కమాటీ వీధిలో సీసీ ప్యాచ్‌వర్క్ పనుల ప్రారంభం

నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని 47వ డివిజన్ కమాటీ వీధి శ్రీ బాల గోపాల స్వామి ఆలయం సమీపంలో సిమెంట్ కాంక్రీట్ ప్యాచ్‌వర్క్ పనులను బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాలతో, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు సూచనలతో 47వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ పనులను ప్రారంభించారు. నాలుగేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన రహదారులను దశలవారీగా మరమ్మతులు చేస్తున్నామని పేర్కొన్నారు. 49వ డివిజన్ అధ్యక్షుడు, కాంట్రాక్టర్ బండి ప్రసాద్ ఆధ్వర్యంలో నారాయణరావుపేట, కుక్కలగుంట డౌన్ ప్రాంతాల్లో ప్యాచ్‌వర్క్ పనుల అనంతరం ఇప్పుడు కమాటీ వీధిలో కూడా గుంతల పూడ్చివేత పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధనంబేటి మునిశేఖర్, ఆదంకి చంద్రశేఖర్, కల్వకుంట భాస్కర్, వీరమల్లు చంద్ర, కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, మహా బాషా తదితరులు పాల్గొని శ్రమదానం నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పనులకు సహకరించారు.



# సందడి సందడిగా స్వచ్ఛపథం.. పరిశుభ్ర గ్రామం!

## కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): (ప్రతి బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛపదం" కార్యక్రమంలో భాగంగా, యర్రగొండపాలెం పట్టణంలోని స్టేట్ బ్యాంకు బజార్లో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు.ి ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలిసి స్వయంగా రోడ్లు శుభ్రం చేస్తూ, గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించారు.ి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛపదం కార్యక్రమాన్ని ప్రజలు తమ కార్యక్రమంగా భావించి ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ, గ్రామ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని. అని ఎరిక్షన్ బాబు గారు పేర్కొన్నారు.ి గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాదు... పరిశుభ్రమైన వాతావరణం కూడా ఎంతో ముఖ్యమని తెలియజేస్తూ ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.



జోన్-5

(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)

చైతన్యరథం

# పకడ్బందీగా మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లు

## పరిశీలించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతరం (చైతన్యరథం): నియోజకవర్గ పర్యటనకు విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పరిశీలించారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభాస్థలి, పార్కింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ నారా లోకేష్ అనంతపురం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారని పూల నాగరాజు పేర్కొన్నారు.





# నిజాయితీకి నిలువెత్తు రూపం ఏపీ సెక్యూరిటీ సిబ్బంది




ప్రస్తుత మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. బంగారం కొనడం సామాన్యులకు ఎంతో కష్టంగా మారింది. అలాంటిది.. బంగారు వస్తువు దొరికినప్పటికీ దురాశకు పోకుండా నిజాయితీతో ఆ వస్తువును పోగొట్టుకున్న వారికి అప్పగించారు సెక్యూరిటీ సిబ్బంది. ఈ ఘటన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో చోటు చేసుకుంది. శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనార్థం వచ్చిన ఓ భక్తురాలు ఆలయ ప్రాంగణంలో నడుచుకుంటూ వెళ్తుండగా, ఆమె మెడలోని బంగారు మంగళసూత్రం జారి కింద పడిపోయింది. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి మంగళసూత్రం దొరికింది. వెంటనే ఆ బంగారు గొలుసును ఆలయ సూపరింటెండెంట్ గంజి రవికి అప్పగించారు. దీనిపై సమాచారం అందుకున్న చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌శ్రీనివాసరావు వెంటనే అప్రమత్తమై, ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఫుటేజీ ఆధారంగా ఆ ఆభరణం ఎవరికి సంబంధించిందో గుర్తించి, సదరు భక్తురాలిని సంప్రదించారు. ఆమె వద్ద తగిన ఆధారాలను సేకరించిన అనంతరం, అధికారుల సమక్షంలో ఆ బంగారు మంగళసూత్రాన్ని ఆమెకు క్షేమంగా అందజేశారు. తమ విలువైన ఆభరణం తిరిగి లభించడంతో భక్తురాలు ఆనందభాష్పాలతో అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీగా వ్యవహరించిన సెక్యూరిటీ సిబ్బందిని సిఎస్ఓ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించగా, ఈ విషయం తెలుసుకున్న ఇతర భక్తులు కూడా వారిని కొనియాడారు.

# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవతోనే

# అనంత కరవు సీమకు అంతర్జాతీయ పారిశ్రామిక కళ



అనంతపురం (చైతన్యరథం): కరవు సీమకు అంతర్జాతీయ సంస్థ కియాను తీసుకొచ్చిన ఘనత.. అదే కరవు సీమలో రేపు యుద్ధవిమానాల తయారీ పరిశ్రమను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇది సీబీఎన్ బ్రాండ్‌కు.. మంత్రి నారా లోకేష్ కృషికి నిదర్శనమన్నారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గల్లా టౌన్ షిప్‌లో టీడీపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి లోకేష్ రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్టు తెలిపారు. గురువారం పుట్టపర్తికి ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకుని అక్కడి నుంచి బత్తలపల్లికు వచ్చి ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శిస్తారన్నారు. ఆ తర్వాత సాయంత్రం 7గంటలకు శ్రీనగర్ కాలనీలో గల్లా టౌన్ షిప్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పాల్గొంటారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చాలాసార్లు అనంతపురం జిల్లాకు వచ్చినప్పటికీ ఈసారి పర్యటనకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. జిల్లాకు జీవనాడి లాంటి ఆర్డీటీ సంస్థకు గత వైసీపీ ప్రభుత్వంలో ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోయిందన్నారు. వైసీపీ నాయకుల నిర్లక్ష్యం వలన ఆర్డీటీ సేవలు ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. లక్షలాది మందికి సేవలందించే సంస్థ కార్యకలాపాలు ఆగకూడదని.. యువగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని హోం మంత్రి అమిత్ షా తో పలుసార్లు సంప్రదింపులు జరిపారన్నారు. ఆ తర్వాత నారా లోకేష్ ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా ఆర్డీటీ గురించి ప్రత్యేకంగా మాట్లాడారన్నారు. ఆయన కృషి వలనే ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందన్నారు. అందుకే మంత్రి నారాలోకేష్ కు కృతజ్ఞతలు చెప్పడంతో.. అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో జిల్లాకు వస్తున్న తరుణంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ క్యాడర్ మొత్తం సిద్ధంగా ఉందన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబం, బండమీదపల్లి గ్రామం నుంచి వచ్చిన తనను ఎమ్మెల్యేగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు టీడీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 23వేల మెజార్టీతో విజయాన్ని ఇచ్చారన్నారు. ఈ రెండేళ్లలో పార్టీ మరింత బలపడిందన్నారు. ఇంకా కార్యకర్తల్లో స్థైర్యం నింపడంతో పాటు భవిష్యత్ లో పార్టీ నిర్వహించబోయే కార్యక్రమాల గురించి మంత్రి లోకేష్ దిశా నిర్దేశ్యం చేసేందుకు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో ఎలాంటి విబేధాలు లేవన్నారు. ఇక్కడ ఉన్నది ఒక్కటే పార్టీ, ఒక్కటే కుటుంబం అన్నారు. వివాదాలకు, విబేధాలకు అవకాశం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ పత్రికా సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, సిమెంట్ పోలన్న, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ అర్షదుల్లా, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపుటి రమణ, సాకే లక్ష్మీనరసింహ, డిష్ నాగరాజు, వన్నురప్ప, రాజారావు, పొట్లూరి కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, దళవాయి రమాదేవి, గోపాల్ గౌడ్, చేపల హరి, టిడిపి జిల్లా మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, మాజీ కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి నాయకులు మోహన్ కుమార్, కురుబ నారాయణస్వామి, నెట్టెం బాలకృష్ణ, బిల్డర్ రాము తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 27 28 29 తేదీలలో నెల్లూరు జిల్లాలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు సన్నాహ సమావేశ కార్యక్రమానికి హాజరై పార్కింగ్ కమిటీ కో కన్వీనర్‌గా కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహానాడు కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి (చైతన్యరథం): గాండ్ల పెంట మండలం సోమయాజులు పల్లి పంచాయతీకి సంబంధించిన 'ప్రజా దర్బార్' జరిగింది. అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసిన ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. భూ సమస్య , ఇళ్ల స్థలాలు, కొత్త పింఛన్లు వంటి సమస్యలపై అర్జీలు వచ్చాయి. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు తమ కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే కందికుంట వెల్లడించారు.



# రక్షణ రంగంలో కీలక కేంద్రంగా ఏపీ

పుట్టపర్తి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశ రక్షణ రంగంలో కీలక కేంద్రంగా ఎదగబోతోందని సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో లక్ష కోట్ల రూపాయల వ్యయంతో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు కానుండడం జిల్లాకు గొప్ప వరప్రసాదమని పేర్కొన్నారు. ఈనెల 15న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుతో పాటు ఐదు ప్రముఖ రక్షణ తయారీ సంస్థలకు శంకుస్థాపన జరగనుందని వెల్లడించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మరో ఎనిమిది డ్రోన్ తయారీ కంపెనీలతో ఎంఓయూలు కుదురనున్నాయని తెలిపారు. ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్ సూపర్ క్రూయిజ్ సామర్థ్యాలతో కూడిన మల్టీ రోల్ కాంబాట్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధిలో భాగంగా స్వదేశీ కార్యక్రమాలు దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నాయని పేర్కొన్నారు. "డ్రోన్ సిటీ ఏపీ" రూపకల్పనతో రాష్ట్రం రక్షణ మరియు డ్రోన్ పరిశ్రమల్లో జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని తెలిపారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తున్న ప్రధాన రక్షణ సంస్థలలో కమ్యూనిషన్, ఎనర్జెటిక్స్ రంగంలో రూ.1430 కోట్ల పెట్టుబడితో 565 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుండగా, మిసైల్స్ డిఫెన్స్ సిస్టమ్స్ రంగంలో రూ.489 కోట్లతో 500 మందికి ఉపాధి కల్పించనుంది. అలాగే సంస్థ రక్షణ కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగంలో రూ.1040 కోట్ల పెట్టుబడితో 970 మందికి ఉద్యోగ అవకాశాలు అందించనుండగా, డిఫెన్స్ ప్రొపెల్లెంట్స్ ఒ వార్‌హెడ్స్ తయారీలో రూ.500 కోట్ల పెట్టుబడితో 2050 మందికి ఉపాధి కల్పించనుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో పాటు వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వారు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం పారిశ్రామికంగా, కొత్త దశలోకి అడుగుపెట్టబోతోందని పేర్కొన్నారు.








# ఏపీ యువతకు అంతర్జాతీయ అవకాశాలే మా లక్ష్యం

- ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్
- ఏపీ అభివృద్ధి, ఆస్ట్రేలియాతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లతో భేటీ



**అమరావతి (చైతన్యరథం):** భారతదేశంలో ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ బుధవారం అమరావతిలో పర్యటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, ఆస్ట్రేలియాతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో ప్రధానంగా నెక్ట్స్-జెన్ పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడంపై దృష్టి సారించారు. తద్వారా రాష్ట్ర యువతకు భారీస్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో మన విద్యార్థులకు గ్లోబల్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందించడం, వ్యవసాయ రంగంలో ఆధునిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాల విస్తరణ. పర్యావరణహిత ఇంధన వనరుల వినియోగంలో ఆస్ట్రేలియా టెక్నాలజీని రాష్ట్రంలో ప్రవేశపెట్టడం. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అవసరమైన ఖనిజాల సరఫరా కోసం బలమైన సప్లై చైన్ ఏర్పాటు. అత్యాధునిక డేటా సెంటర్లు, ఏరోస్పేస్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాలకు సంబంధించి ఆస్ట్రేలియా సాంకేతికతను, పెట్టుబడులను వినియోగించుకోవడంపై ఫలవంతమైన చర్చలు జరిగాయి.

ఈ భేటీ ద్వారా ప్రపంచ స్థాయి టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడమే కాకుండా, విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఇరు పక్షాలు మొగ్గు చూపాయి. ఆస్ట్రేలియా భాగస్వామ్యం రాష్ట్ర యువతకు సరికొత్త అంతర్జాతీయ అవకాశాలను సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## 'హ్యూస్టన్ ఐడల్' పోటీలకు ఎర్లీ బర్డ్ రిజిస్ట్రేషన్లు

**హ్యూస్టన్:** హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ప్రతిష్టాత్మకమైన "హ్యూస్టన్ ఐడల్ 2026 పోటీలు నిర్వహిస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది.

**ఎర్లీ బర్డ్ ఆఫర్:** ఈ నెల 15వ తేదీలోపు రిజిస్టర్ చేసుకున్న వారికి ఒక్కో పార్టిసిపెంట్‌కు కేవలం $25 మాత్రమే.

**సాధారణ రిజిస్ట్రేషన్:** మే 15 తర్వాత రిజిస్ట్రేషన్ ఫీజు $50 ఉంటుంది.




దరఖాస్తు చేసుకోవడానికి జూన్ 5 2026 ఆఖరు తేదీ. సింగింగ్ (సోలో), డ్యాన్స్ (సోలో, గ్రూప్) విభాగాల్లో పోటీలు ఉంటాయి. ఇందులో సబ్ జూనియర్స్ (8–13 ఏళ్లు), జూనియర్స్ (14–19 ఏళ్లు), సీనియర్స్ (20 ఏళ్ల పైబడిన వారు) పాల్గొనవచ్చు. విజేతలకు ఆగస్టు 8న ఫోర్ట్ బెండ్ ఎపిసెంటర్లో జరిగే స్వర్ణోత్సవ వేడుకల ప్రధాన వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చే అవకాశం లభిస్తుంది.

ఆసక్తి గల అభ్యర్థులు www.tca50.org వెబ్‌సైట్ ద్వారా లేదా పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చు.

మరిన్ని వివరాలకు cultural@tca50.orgకు ఈ-మెయిల్ చేయాలని లేదా టీసీఏ అధ్యక్షులు యాదగిరి రెడ్డి కుడుముల, కన్వీనర్ జితేందర్ రెడ్డి, కల్చరల్ చైర్ స్నేహ రెడ్డి చిర్రలను సంప్రదించాలని కోరారు. హ్యూస్టన్ పరిసర ప్రాంతాల్లోని తెలుగు వారు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీసీఏ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

## టీడీపీ ఎమ్మెల్సీ తనయుడికి లక్కీ ఛాన్స్

### అమెరికాలో అటార్నీగా సాయి శ్రీనివాస్ రెడ్డి

**పులివెందుల/ అమెరికా:** కడప జిల్లా పులివెందులకు చెందిన యువకుడు అమెరికాలో అరుదైన ఘనత సాధించారు. టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి కుమారుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో లైసెన్స్‌డ్ అటార్నీగా ప్రమాణస్వీకారం చేశారు.




కేవలం 25 ఏళ్ల వయసులోనే తొలి ప్రయత్నంలోనే ఈ విజయం సాధించి ఆయన తెలుగు జాతికి కీర్తిని అమెరికాలో చాటి చెప్పారు. 'ఎక్స్' వేదికగా మంత్రి లోకేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పులివెందుల వాసి సాయి శ్రీనివాస్ రెడ్డి 25 ఏళ్లకే తొలి ప్రయత్నంలోనే అమెరికాలో లైసెన్స్ పొందిన న్యాయవాదిగా ప్రమాణం చేయడం యావత్ తెలుగు సమాజానికి గర్వకారణం. భారత్, అమెరికా రెండింటిలోనూ న్యాయవాదిగా లైసెన్స్ పొందిన అతి పిన్న వయస్కుడిగా శ్రీనివాస్ రెడ్డి అరుదైన ఘనత సాధించారంటూ లోకేశ్ తన ట్వీట్‌లో కొనియాడారు. భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి అలయన్స్ యూనివర్సిటీ నుంచి బీబీఏ, ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. ఆ తర్వాత అమెరికాలో మాస్టర్ ఆఫ్ లా పూర్తి చేశారు. ఆతర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో సమ్మర్ ప్రోగ్రామ్స్‌లో కూడా పాల్గొన్నారు. ఇటీవలే ఇండియానా బార్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో ఇప్పుడు ఆయన భారత్, అమెరికా దేశాల్లో ఏకకాలంలో లీగల్ ప్రాక్టీస్ చేయడానికి అర్హత సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. సాయి శ్రీనివాస్ తండ్రి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి జర్నలిస్టుగా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చారు. ప్రస్తుతం ఆయన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పని చేస్తున్నారు. కుమారుడు అంతర్జాతీయ స్థాయిలో న్యాయ రంగంలో తనదైన ముద్ర వేయడంతో రామ్‌గోపాల్ రెడ్డి ఉబ్బితబ్బిబవుతున్నారు.

## జూన్ 19, 20 తేదీల్లో 'మాటా' ఏఐ హ్యాకథాన్

**ఫిలడెల్ఫియా:** మన అమెరికా తెలుగు సంఘం (మాటా) తన రెండో కన్వెన్షన్ వేడుకల్లో భాగంగా ప్రతిష్టాత్మకమైన MATA Futuristic AI Hackathon 2026 నిర్వహిస్తోంది. జూన్ 19, 20 తేదీల్లో ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్లో జరిగే కన్వెన్షన్‌లో AI సాంకేతికత ద్వారా సృజనాత్మకత చాటిచెప్పేందుకు ఈ వినూత్న పోటీ ఏర్పాటు చేశారు.

**థీమ్:** "నిశ్శబ్ద శక్తివంతమైన కథావిష్కరణ"-AI ఆర్ట్, విజువల్స్, సంగీతం కలయికతో భావాలను పండించాలి (లిరిక్స్ లేకుండా).

**సామాజిక స్పృహ:** పాఠశాలల భద్రత, మానసిక ఆరోగ్యం, రోడ్డు భద్రత వంటి అంశాలపై AI పరిష్కారాలను చూపాలి.

**రిజిస్ట్రేషన్:** ఆసక్తి గల వారు ఈ నెల 15వ తేదీలోపు https://tinyurl.com/MATA-2026-AI ద్వారా రిజిస్టర్ చేసుకోవాలి.

**గడువు:** రూపొందించిన వర్క్ సబ్మిట్ చేయడానికి మే 31 చివరి తేదీ.

**నిర్వాహకులు:** ఈ హ్యాకథాన్‌ను విజయవంతం చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించారు. దీనికి వేణు గిరి చైర్‌గా వ్యవహరిస్తుండగా మల్లేష్ అల్లాడి, జలజ గొల్ల కో-చైర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కమిటీ సభ్యులుగా లత దేవి మైనం, సుమంత్ పేరం, శివం దువ్వూరి, త్రిశాల సిద్దాడ, రఘు కోనుగో, కల్పన దొప్పలపూడి వ్యవహరిస్తున్నారు. మాటా ప్రెసిడెంట్ రమణ కిరణ్ దుద్దాగి, కన్వీనర్ శ్రీధర్ గూడాల, కో-కన్వీనర్లు టోనీ జన్ను, దాము గెడల, మరియు ఫౌండర్ సభ్యులు శ్రీనివాస్ గనగోని, ప్రదీప్ సామల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం భారీ స్థాయిలో జరగనుంది.

విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేస్తారు. మరిన్ని వివరాలకు MATAaiHackathon2026@gmail.comను సంప్రదించవచ్చు.

# హిందూమతం ఒక జీవన విధానం

## సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో మహిళల ప్రవేశాలకు సంబంధించి దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. హిందూ మతం ఒక జీవన విధానమని, ఒక వ్యక్తి తన విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఆలయానికి వెళ్లడం, ఆచారాలను పాటించడం తప్పనిసరేం కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో మహిళల ప్రవేశాలకు సంబంధించి దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

ఆలయాలకు వెళ్లకపోయినా, ఇంట్లో దీపం వెలిగించుకుంటే అంది హిందూమతంపై విశ్వాసాన్ని సూచిస్తుందని పేర్కొంది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్‌పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసింది హిందూమతం అనేది ఒక జీవన విధానమని, తన విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఆలయాలకు వెళ్లాలనే నిబంధనం లేదని పేర్కొన్నారు. ప్రతి మత ఆచారాన్ని, మత సంబంధ విషయాలను న్యాయస్థానం ముందు ప్రశ్నించడం ప్రారంభిస్తే, వందలాది పిటిషన్లు వస్తాయని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.

# కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగుతున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునీకీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరల అమలుకు కేంద్ర కేబినెట్ రూ.2,60,000 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా లభించనుంది. ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వరి (సాధారణ రకం) - రూ.2441, వరి (గ్రేడ్ ఏ) - రూ.2461, హైబ్రిడ్ జొన్నలు - రూ.4023, మల్దండి జొన్నలు - రూ.4073, సజ్జలు - రూ. 2900, రాగులు - రూ.525, మొక్కజొన్న - రూ. 2410, కందులు - రూ. 8450, పెసర్లు - రూ.8780, మినుములు - రూ.8200, పత్తి (మధ్యరకం) - రూ.8267, పత్తి (లాంగ్ రకం) - రూ. 8667, వేరుశనగ - రూ.7517, పొద్దుతిరుగుడు - రూ.8343, సోయాబీన్ - రూ.5708, నువ్వులు - రూ.10,346, ఒడిసలు - రూ.10,052, కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి రూ.37,500 కోట్లు, దేశంలో బొగ్గు వినియోగాన్ని ఆధునీకీకరించేందుకు కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు రూ.37,500 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# అంతర్జాతీయ విమాన సర్వీసుల కోత

## ఎయిర్ ఇండియా కీలకనిర్ణయం

ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇంధన ధరల పెరుగుదల, గగనతల ఆంక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు మొత్తం ఆరు ప్రధాన అంతర్జాతీయ మార్గాల్లో విమానాలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన జారీ చేసింది. ఢిల్లీ, చికాగో, ముంబై, న్యూయార్క్, ఢిల్లీ, షాంఘై, చెన్నై, సింగపూర్, ముంబై ఢాకా, ఢిల్లీ-మాలే రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో అమలులో ఉంటుందని తెలిపింది. నష్టాల దృష్ట్యా ఇప్పటికే కొన్ని మార్గాల్లో సర్వీసులను ఎయిర్ ఇండియా తగ్గించింది. ఆ నిర్ణయాన్ని మరికొన్ని రూట్లకు విస్తరిస్తూ తాజాగా ప్రకటన జారీ చేసింది. దీని ప్రకారం ఎయిర్ ఇండియా సంస్థ ప్రతి నెలా 1,200కు పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపనుంది.

వీటిలో ఉత్తర అమెరికాకు వారానికి 33, ఐరోపాకు 47, యూకేకు 57, ఆస్ట్రేలియాకు 8, ఫార్ ఈస్ట్, ఆగ్నేయాసియా, సార్క్ ప్రాంతాలకు 158 విమానాల చొప్పున నడవనున్నాయి. అలాగే మారిషస్‌కు వారానికి ఏడు విమాన సర్వీసులు ఉన్నట్లు పేర్కొంది. కాగా, నష్టాల దృష్ట్యానే ఎయిర్ ఇండియా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




# పాఠశాలలో హిజాబ్‌లపై ఆంక్షలు రద్దు

## గత బీజేపీ ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వుల రద్దు



పాఠశాల తరగతి గదుల్లో హిజాబ్ ధరించడాన్ని నిషేధిస్తూ గత బీజేపీ ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వులను కర్ణాటక ప్రభుత్వం రద్దు చేసింది. ఫిబ్రవరి 2022 నాటి ఉత్తర్వులను రద్దు చేస్తూ బుధవారం కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. అనంతరం విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప, ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూ రావు విలేకరుల సమావేశం నిర్వహించి కొత్త ఉత్తర్వును ప్రకటించారు. గతంలో 12వ తరగతి వరకూ విధించిన హిజాబ్ నిషేధాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు.కర్ణాటక విద్యా చట్టం 1983 సెక్షన్లు 7, 133(2)లతో పాటు, కర్ణాటక విద్యా సంస్థల నియమావళి 1995లోని 11 నిబంధన ప్రకారం ఈ కొత్త ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రులు పేర్కొన్నారు. తాజా ఉత్తర్వుల ప్రకారం.. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు పరిమితంగా సంప్రదాయ, ఆచార చిహ్నాలను ధరించేందుకు అనుమతించినట్లు తెలిపారు. హిజాబ్, స్కార్ఫ్, తలపాగాలు, జనివార/పవిత్ర దారం, శివ దారం, రుద్రాక్షలు వంటివి ధరించవచ్చని వెల్లడించారు. అయితే, ఇవన్నీ పాఠశాల యూనిఫాంలకు అనుగుణంగా మాత్రమే ఉండాలన్నారు. వీటిని ధరించి వచ్చే విద్యార్థులను పాఠశాల యాజమాన్యాలు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అదే విధంగా ఏ విద్యార్థిని కూడా మతపరమైన సంప్రదాయ చిహ్నాలను ధరించాలని బలవంతం చేయకూడదని అలాగే ప్రభుత్వం అనుమతించిన వాటిని తొలగించమనీ ఒత్తిడి చేయకూడదని తాజా ఉత్తర్వుల్లో కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది.



# నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తులో కీలక మలుపు

## ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు, రికార్డులు స్వాధీనం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ 2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గఢ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు ఈరోజు (బుధవారం) ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు.

## నీట్‌ను పూర్తిగా రద్దు చేయండి: తమిళనాడు సీఎం విజయ్

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కీలక డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేసి, 12వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు మెడికల్ అడ్మిషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# వెంటిలేటర్‌పై 'కాల్పుల విరమణ': ట్రంప్



వాషింగ్టన్: ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం ప్రస్తుతం చాలా బలహీనంగా ఉందని, ఒకరకంగా అది వెంటిలేటర్‌పై ఉన్నట్లేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. సోమవారం ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇరాన్ ప్రతినిధులు పంపిన చెత్త (శాంతి ఒప్పంద ప్రతిపాదన)ను చదివిన తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం చాలా బలహీన స్థితిలో ఉన్నట్లు స్పష్టమైంది. ఇదంతా చూసి నేను అలసిపోతానని, ఒత్తిడికి లోనవుతానని వారు అనుకుంటున్నారు. కానీ, నాకు ఎలాంటి ఒత్తిడీ లేదు. మనం సంపూర్ణ విజయం సాధించబోతున్నాం' అని వ్యాఖ్యానించారు. అంతకు ముందు సోషల్‌మీడియాలో ఆయన స్పందిస్తూ.. ఇరాన్ ప్రతిపాదించిన శాంతి ఒప్పంద ప్రణాళిక తనకు నచ్చలేదని తెలిపారు. ఆ ప్రతిపాదన ఏమాత్రం ఆమోదనీయం కాదని స్పష్టంచేశారు. ఆదివారం ఆయన ఆక్సియోస్ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. '50 ఏళ్లుగా ఇరాన్ మాతో ఆటలాడుతోంది. ఇకపై వాళ్ల ముఖాల్లో నవ్వు ఉండదు' అని అన్నారు. మరోవైపు ఇరాన్‌పై నిలిపివేసిన సైనిక చర్యను మళ్లీ ప్రారంభించాలని అధికార రిపబ్లికన్ పార్టీ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ సూచించారు.

## ఐఆర్‌జీసీ ఆర్థిక మూలాలు చెబితే

# రూ.145 కోట్లు బహుమతి

**అమెరికా విదేశాంగ శాఖ ప్రకటన**



అమెరికా: అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన రెండో దఫా శాంతి చర్చలు కూడా విఫలమయ్యాయి. యుద్ధాన్ని ముగించడానికి అమెరికా చేసిన ప్రతిపాదనలను ఇరాన్ అంగీకరించలేదు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) మొండి పట్టుదల వల్లే ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు కుదరడం లేదని అమెరికా ఆగ్రహం గా ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ తాజాగా ఓ కీలక ప్రకటన చేసింది. ఐఆర్‌జీసీ ఆర్థిక మూలల గురించి చెప్పిన వారికి 15 మిలియన్ డాలర్లు (రూ.145 కోట్లు) బహుమతిగా ఇస్తామని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. ఐఆర్‌జీసీ, దాని సంబంధిత శాఖలకు ఆర్థిక వనరులను అందించే బినామీ కంపెనీలు, వ్యక్తులు, ఆర్థిక సంస్థల సమాచారాన్ని తమకు అందిస్తే ఆ బహుమతి ఇస్తామని పేర్కొంది. గల్ఫ్ దేశాలపై దాడులు జరగకుండా ఉండేందుకు, ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిరోధించేందుకు తమకు ఆ సమాచారం కావాలని కోరింది. కాగా, శాంతి చర్చల్లో భాగంగా తాము ప్రతిపాదించిన అంశాలను అంగీకరించడం తప్ప అమెరికాకు మరో మార్గం లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. యుద్ధం ముగించేందుకు ఉపయోగపడే ప్రతి అంశాన్ని వినియోగించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ పేర్కొన్నారు.

# మళ్లీ దాడి చేస్తే అణు యుద్ధమే..

### అమెరికాను హెచ్చరించిన ఇరాన్

టెహ్రాన్: అమెరికా లేదా ఇజ్రాయెల్ దళాలు తమపై మరోసారి దాడిచేస్తే.. తమ యురేనియం నిల్వలను అణ్వాయు ధాల తయారీకి అవసరమైన 90% స్థాయికి శుద్ధిచేసే ప్రక్రియ చేపడతామని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సరికొత్త సైనిక చర్య చేపట్టే అంశాన్ని పరిశీలిస్తున్నారని మీడియాలో కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరిక చేసింది. ఇరాన్ పార్లమెంటరీ కమిషన్ ప్రతినిధి ఇబ్రహీం రెజా యి.. ఎక్స్ వేదికగా ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌ను అణ్వాయు ధాలు తయారు చేయడానికి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు చెప్పారు. ఇదిలా ఉండగా. న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం... ఇరాన్ గత ఎనిమిదేళ్లలో దాదాపు 11,000 కిలోల అధిక స్థాయి యురేనియంను సమకూర్చుకుంది. 2006లోనే యురేనియంను సమకూర్చుకునే ప్రక్రియను ప్రారంభించిన ఇరాన్.. సంవత్సరా లు గడిచేకొద్దీ నిల్వ పెంచుకుంటూ పోతున్నట్టు తెలిపింది. అయితే ఇరాన్ దీన్ని ఎక్కడ దాచిందనేది మాత్రం ఇప్పటికీ అంతుచిక్కని రహస్యంగానే ఉంది. ఇరాన్ సమకూర్చుకున్న యురేనియంలో అధిక భాగం ఇప్పటికీ ఇస్ఫహాన్ అణు కేంద్రం లోనే ఉందని ఐక్యరాజ్య సమితికి చెందిన అణు పర్యవేక్షణ సంస్థ, అంతర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ (ఐఏఈఏ) భావిస్తోంది.




ఉషతో పెళ్లి కాకుంటే

## బ్యాచిలర్‌గా ఉండేవాడిని

**అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్**



అమెరికా: ఉషను పెళ్లి చేసుకోకుంటే జీవితాంతం బ్యాచిలర్ గానే ఉండిపోవాలనుకున్నానని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను తన ఆత్మకథ 'కమ్యూనియన్: ఫైండింగ్ మై వే బ్యాక్ టు ఫెయిత్'లో జేడీ వాన్స్ పంచుకున్నారు. ఉషా చిలుకూరితో పరిచయం, తమ వైవాహిక జీవితం గురించి ఆ పుస్తకంలో వాన్స్ వివరించారు. యేల్ లా స్కూల్‌లో చదువుతున్న సమయంలో ఉషా చిలుకూ రిని కలిశానని, ఆ తర్వాత తన జీవితమే మారిపోయిందని వాన్స్ పేర్కొన్నారు. 'ఈ అమ్మాయినే పెళ్లి చేసుకుంటాను. లేకపోతే జీవితాంతం బ్యాచిలర్‌గానే ఉంటాను' అని అప్పట్లో తన స్నేహితు లకు చెప్పినట్లు వాన్స్ వెల్లడించారు. అందం మాత్రమే కాకుండా, ఆమె తెలివితేటలు, ఆత్మవిశ్వాసం, సాంప్రదాయ విజయాలపై ఆసక్తి లేకపోవడం తనను ఆకర్షించాయని తెలిపారు. ఇతరులతో పోలిస్తే ఆమె చాలా భిన్నంగా అనిపించిందని చెప్పారు. తెలుగు మూలాలు కలిగిన కుటుంబానికి చెందిన ఉష 2014లో జేడీ వాన్స్‌ను వివాహం చేసుకున్నారు. హిందూ సాంప్రదాయంలో వీరి వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉష త్వరలోనే నాలుగో బిడ్డకు జన్మనివ్వబోతున్నారు.

## భారత్‌కు రానున్న ఇరాన్ విదేశాంగ మంత్రి



ఇరాన్: ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్జీ త్వరలో భారత్‌కు రానున్నారు. మే 14-15 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు రానున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 2024లో ఇరాన్ బ్రిక్స్ కూటమిలో చేరింది. ఇరాన్‌తో పాటు ఈజిప్ట్, ఇథియోపి యా, సౌదీ అరేబియా, యూఏఈ దేశాలు బ్రిక్స్ సభ్యత్వాన్ని తీసుకున్నాయి. బ్రిక్స్ సమావేశాల కోసం ఇరాన్ విదేశాంగ శాఖ సహాయమంత్రి కాజిమ్ ఘరీబాబాదీ కూడా రావొచ్చని తెలుస్తోం ది. ఈ ఏడాది జనవరిలో భారత్ బ్రిక్స్ కూటమి చైర్మన్‌షిప్ బాధ్య తలను స్వీకరించింది. అంతకుముందు బ్రెజిల్ ఈ బాధ్యతలను నిర్వహించింది. బ్రిక్స్ కూటమికి సారథ్యం వహించడం భారత్‌కు ఇది నాల్గవసారి. 2012, 2016, 2021 నాటి బ్రిక్స్ సమావేశా లకు భారత్ ఆతిథ్యమిచ్చింది. బ్రిక్స్ సమావేశాలకు తమ తరపున విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ హాజరవుతారని రష్యా ఏప్రిల్ 29న తెలిపింది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలపై చర్చించేందుకు ఇది ఉపయుక్తమైన వేదిక అని అప్పట్లో రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యాల బలోపేతానికి ప్రయత్నిస్తామని కూడా పేర్కొన్నారు. బ్రిక్స్ కూటమి లో ప్రస్తుతం భారత్ సహా 9 సభ్య దేశాలు ఉన్నాయి.



# పాకిస్థాన్‌లో బాంబు పేలుడు

**9 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు**

పాకిస్థాన్: అఫ్ఘానిస్థాన్ సరిహద్దు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రం లక్కీ మార్వాత్‌లో బాంబు పేలుడు ఘటన సంచలనం రేపు తోంది. మార్కెట్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఓ రిక్షాకు పెట్టిన బాంబు పేలి సుమారు 9మంది మృతిచెందగా.. 20మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు పోలీసులు, ఓ మహిళ ఉన్నారు. ఇప్పటివరకూ ఏ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి బాధ్యత వహించలేదు. అయితే, పోలీసులు మాత్రం తెహ్రిక్-ఎ-తాలిబాన్ పాకిస్థాన్‌కి చెందిన తాలిబాన్లే ఈ దాడి చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. టీటీపీ అనేది అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం నుంచి కొన్నేళ్ల కిందట వేరు పడింది. అయినప్పటికీ ఆ ప్రభుత్వంతో పొత్తు పెట్టుకుని పాకిస్థాన్ భద్రతా దళాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోంది. తాజా దాడి పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో పెరుగుతున్న హింసకు మరో నిదర్శనంగా మిగిలింది. మరోవైపు బన్నూ జిల్లాలో భద్రతా పోస్టుపై ఈనెల 10వ తేదీన ఆత్మాహుతి దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో నిండిన ఓ వాహనం పోలీస్ పోస్టుపైకి దూసుకెళ్లింది. దీంతో భద్రతా సిబ్బంది కాల్పులు జరపడంతో వాహనం పేలిపోయింది. పేలుడు ధాటికి పోలీస్ పోస్ట్ భవనం నేలమట్టం కాగా.. స్థానికంగా ఉన్న అనేక ఇళ్ల పైకప్పులు కూలిపోయాయి. పలువురు భద్రతా సిబ్బంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. అనంతరం ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య భారీగా కాల్పులు జరిగాయి. ఈ దాడిలో మొత్తం 15 మంది భద్రతా సిబ్బంది మరణించగా.. పలువురు గాయపడ్డారు. ఈ దాడికి టీటీపీయే కారణమని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. ఈ ఘటన జరిగిన రెండు, మూడు రోజుల వ్యవధిలోనే మరో పేలుడు ఘటన కలకలం సృష్టిస్తోం ది. కాగా, ఫిబ్రవరి నెలాఖరు నుంచి పాకిస్థాన్, అఫ్ఘానిస్తాన్ మధ్య ఉద్రిక్తతలతో వందలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

# కింగ్ కోహ్లీ విశ్వరూపం



## కోల్‌కతాపై బెంగళూరు ఘన విజయం

రాయ్‌పూర్: గత రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయి నిరాశపరిచిన విరాట్ కోహ్లీ కీలకమైన మ్యాచ్‌లో చెలరేగి ఆడాడు. కోల్‌కతా నిర్దేశించిన 193 పరుగుల భారీ లక్ష్యాన్ని కోహ్లీ సెంచరీతో ఆర్సీబీ మరో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

కోహ్లీ వీరవిహారం: విరాట్ కోహ్లీ కేవలం 60 బంతుల్లోనే 105 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ బౌలింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. కేకేఆర్ బ్యాటర్ అంగ్క్రిష్ రఘువంశీ 71 పరుగులు చేసి జట్టు స్కోరులో కీలక పాత్ర పోషించాడు. ఆర్సీబీ బౌలింగ్: బెంగళూరు బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, రసిక్ సలామ్ దార్ తలో వికెట్ పడగొట్టారు. కెప్టెన్సీ: అజింక్య రహానే నేతృత్వంలోని కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రజత్ పాటిదార్ సేన పైచేయి సాధించింది.

**ప్లేఆఫ్ రేసులో ఆర్సీబీ:**

ఈ విజయంతో బెంగళూరు తన ప్లేఆఫ్ ఆశలను మరింత సజీవంగా ఉంచుకుంది. ముఖ్యంగా కోహ్లీ ఫామ్‌లోకి రావడం ఆ జట్టు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ఐపీఎల్‌లో కోహ్లీ హవా




***ఆడకుండానే ధోనీ మ్యాజిక్ - సోషల్ మీడియాలో వీరే టాప్***

ఇండియన్ ప్రీమియర్ లీగ్–2026 సీజన్ చివరి దశకు చేరుకోవడంతో క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. ప్లేఆఫ్స్ రేసు మరింత ఆసక్తికరంగా మారడంతో ప్రతి మ్యాచ్ నాకౌట్ తరహాలో సాగుతోంది. మైదానంలో ఆటగాళ్లు సిక్సర్లు, ఫోర్లతో అలరిస్తుంటే.. సోషల్ మీడియాలో అభిమానుల మధ్య ఫ్యాన్ వార్స్ కూడా అదే స్థాయిలో హీట్ పెంచుతున్నాయి. ప్రస్తుతం గుజరాత్ జెయింట్స్ 16 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా... ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ జట్లు 14 పాయింట్లతో ప్లే ఆఫ్స్ బెర్త్ కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు పంజాబ్ కింగ్స్ కూడా 13 పాయింట్లతో గట్టి పోటీ ఇస్తోంది. ఇలాంటి ఉత్కంఠభరిత సమయంలో స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన తాజా సోషల్ మీడియా డేటా ఆసక్తికర చర్చకు దారితీసింది. మార్చి 28 నుంచి మే 12 వరకు దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో ఎక్కువగా చర్చించబడిన ఆటగాళ్ల జాబితాను స్టార్ స్పోర్ట్స్ విశ్లేషించింది.

ఇందులో విరాట్ కోహ్లీ 44 శాతం చర్చలతో అగ్రస్థానంలో నిలిచాడు. కోహ్లీ బ్యాటింగ్, మైదానంలో అతని అగ్రెసివ్ ఆటతీరు ఎప్పటిలాగే అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం ఏమిటంటే.. ఎంఎస్ ధోని ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోయినా 21 శాతం చర్చలతో రెండో స్థానంలో నిలవడం. టోర్నమెంట్ ప్రారంభానికి ముందే కాలికి గాయమవడంతో ధోనీ ఈ సీజన్‌కు దూరమయ్యాడు. అయినప్పటికీ ఆయనపై అభిమానుల క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. సోషల్ మీడియాలో ఇప్పటికీ ధోనీ గురించే పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండటం విశేషం. ఈ జాబితాలో రోహిత్ శర్మ 18శాతం చర్చలతో మూడో స్థానంలో నిలిచాడు. ఇక సంజూ శాంసన్ 10 శాతం, కేఎల్ రాహుల్ 8శాతం చర్చలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ఇక యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. ఆర్ఆర్ తరపున ఆడుతున్న అతను కేవలం 36 బంతుల్లోనే సెంచరీ సాధించి రికార్డు సృష్టించాడు. అయినప్పటికీ సీనియర్ స్టార్ ఆటగాళ్ల క్రేజ్ ముందు అతనికి టాప్ లిస్టులో చోటు దక్కలేదు. అయితే భవిష్యత్తులో అతను పెద్ద స్టార్‌గా ఎదగడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ధోనీపై బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. త్వరలో ప్రారంభం కానున్న యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌లో ధోనీ ఆడితే చూడాలని ఉందని అభిషేక్ తన మనసులో మాట బయటపెట్టాడు. దీంతో ధోనీ అభిమానులు మరోసారి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఆత్మవిశ్వాసమే అసలైన అందం

***విమర్శకులకు స్మృతి మంధాన కూల్ ఆన్సర్***



భారత మహిళా క్రికెట్ జట్టులో స్టార్ ఓపెనర్‌గా గుర్తింపు పొందిన స్మృతి మంధాన మైదానంలో తన బ్యాటింగ్‌తోనే కాదు ఆత్మవిశ్వాసంతో కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా తనపై వచ్చిన బాడీ షేమింగ్ కామెంట్స్‌కు ఆమె ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఫిట్‌నెస్‌ను ఎగతాళి చేసిన ట్రోలర్లకు స్మృతి ఎంతో కూల్‌గా సమాధానం ఇచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన స్మృతి... ఒకసారి స్లీవ్‌లెస్ డ్రెస్‌లో కనిపించినప్పుడు తన చేతులకు కండలు ఉన్నాయని కొందరు సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని వెల్లడించారు. అయితే ఆ విమర్శలను తాను ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పారు. "కండలు ఉండటం తప్పు అన్నట్లుగా ట్రోల్ చేయడం చాలా విచిత్రంగా అనిపించింది. నిజానికి ఒక అథ్లెట్‌గా ఫిట్‌గా ఉండటం, శారీరకంగా దృఢంగా ఉండటం గర్వించాల్సిన విషయం" అని ఆమె స్పష్టం చేశారు. జిమ్‌లో గంటల కొద్దీ కష్టపడేది అందంగా కనిపించడానికి మాత్రమే కాదని, ఆరోగ్యంగా, బలంగా ఉండటానికేనని స్మృతి పేర్కొన్నారు. మనం ఎంత కష్టపడి ఫిట్‌నెస్ సంపాదిస్తామో తెలుసు. అలాంటి దానిపై గర్వపడాలి కానీ ఎవరో చేసే కామెంట్లతో బాధపడకూడదన్నారు.

ముంబైకి చెందిన స్మృతి మంధాన చిన్న వయసులోనే క్రికెట్‌లోకి అడుగుపెట్టారు. కేవలం 16ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఆమె అప్పటి నుంచి భారత మహిళా జట్టులో కీలక సభ్యురాలిగా మారారు. ప్రత్యర్థి ఎవరన్నది పట్టించుకోకుండా తన బ్యాట్‌తోనే సమాధానం చెప్పడం ఆమె ప్రత్యేకత.

ప్రస్తుతం స్మృతి అద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్నారు. మహిళా క్రికెట్‌లో అతి పిన్న వయసులో ఏడువేల అంతర్జాతీయ పరుగులు చేసిన రికార్డు ప్రస్తుతం మెగ్ లానింగ్ పేరిట ఉంది. 29 ఏళ్ల 13 రోజుల వయసులో లానింగ్ ఈ ఘనత సాధించగా ఇప్పుడు స్మృతి ఆ రికార్డును అధిగమించే దిశగా దూసుకుపోతున్నారు. క్రికెట్‌లో వరుస విజయాలతో పాటు తన ఆలోచనలతో కూడా యువతకు ప్రేరణగా నిలుస్తున్నారు స్మృతి మంధాన. బాహ్య సౌందర్యం కంటే శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసమే ముఖ్యమని ఆమె మరోసారి నిరూపించింది.

# సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్‌కు రూ.12 లక్షల జరిమానా

అహ్మదాబాద్: ఐపీఎల్‌లో మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు 82 రన్స్ తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. అయితే ఆ మ్యాచ్‌లో హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్‌కు జరిమానా పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ అతనికి 12 లక్షల జరిమానా విధించింది. వాస్తవానికి ఈ మ్యాచ్ కేవలం 34.5 ఓవర్లలోనే ముగిసింది. అయినా కమ్మిన్స్‌కు జరిమానా విధించాల్సి వచ్చింది. ఫస్ట్ బౌలింగ్ చేసిన హైదరాబాద్.. చాలా నెమ్మదిగా బౌలింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ జట్టుకు ఇదే తొలి ఉల్లంఘనగా ఐపీఎల్ పేర్కొంది. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కమ్మిన్స్‌కు ఫైన్ వేస్తున్నట్లు ఐపీఎల్ తన రిలీజ్‌లో చెప్పింది.



# స్కార్పియన్స్ క్లబ్ 'మెగా' రికార్డు

***దేశవాళీ క్రికెట్‌లో పరుగుల మోత - 822/4 స్కోరుతో చరిత్ర సృష్టి***



హరారే: వన్డే మ్యాచ్‌లో ఓ ఇన్నింగ్స్‌లో 400 పైచిలుకు పరుగులు రావడమే అరుదు. అలాంటిది ఓ జట్టు 800 ప్లస్ రన్స్ చేసిందంటే నమ్మగలమా!. ఈ అసాధ్యాన్ని జింబాబ్వేలోని ఓ క్లబ్ జట్టు సుసాధ్యం చేసింది. దేశవాళీ ఫస్ట్–లీగ్ క్రికెట్ టోర్నీలో భాగంగా మిథేన్ లయన్స్ జట్టుతో జరిగిన వన్డేలో స్కార్పియన్స్ క్రికెట్ క్లబ్ జట్టు 50 ఓవర్లలో ఏకంగా 822/4 స్కోరు చేసి ఔరా అనిపించింది. ఆ టీమ్ బ్యాటర్లు 16.44 రన్‌రేట్‌తో పరుగుల మోత మోగించారు. ఓపెనర్ తకుడా మడెంబో (143 బంతుల్లో 50 ఫోర్లు, 7 సిక్సర్లతో 302) ట్రిపుల్ సెంచరీ కొట్టి రిటైర్ ఔట్ అవ్వగా మరో ఓపెనర్ విన్‌ఫెడ్ (203) డబుల్ సెంచరీ, గాబ్రియెల్ జయ (110 నాటౌట్) అజేయ శతకంతో అదరగొట్టారు. ప్రత్యర్థి బౌలర్లు 23 నోబాల్స్ సహా 108 ఎక్స్‌ట్రాలు వేయడం విశేషం. ఛేదనలో లయన్స్ 28 రన్స్‌కే పరిమితం అవడంతో స్కార్పియన్స్ 794 పరుగుల తేడాతో విజయం అందుకుంది. అధికారిక లిస్ట్–ఎ క్రికెట్‌లో బీహార్ జట్టు చేసిన 574/6 స్కోరు ఇప్పటివరకు అత్యధికం. అనధికార మ్యాచ్ అయినప్పటికీ స్కార్పియన్స్ స్కోరు లిస్ట్–ఎలో సరికొత్త రికార్డుగా మిగిలిపోనుంది.

# వినేశ్‌ను కావాలనే అడ్డుకుంటున్నారు: సాక్షి మాలిక్



న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)తో పోరాడుతున్న స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సహచర క్రీడాకారిణి సాక్షి మాలిక్ మద్దతు ప్రకటించింది. మహిళా అథ్లెట్లు బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కూడా ఆటలో కొనసాగేందుకు ఎన్నో దేశాలు నిబంధనలు సడలిస్తుంటే.. పునరాగమనం చేస్తున్న వినేశ్ లాంటి మేటి ప్లేయర్‌ను కావాలనే అడ్డుకుంటున్నారని సోషల్ మీడియా పోస్టులో ఆరోపించింది. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ కల్పించుకుని వినేశ్‌కు న్యాయం చేయాలని కోరింది. మరోవైపు ఈ వివాదంతో తనకు ఎలాంటి సంబంధం లేదని డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, బీజేపీ నేత బ్రిజ్ భూషణ్ పేర్కొన్నారు. 'ఫెడరేషన్ ఒక ప్లేయర్‌ను పోటీపడకుండా అడ్డుకోదు. ఒకవేళ అలా చేస్తుందంటే దాని వెనుక కచ్చితంగా ఓ కారణం ఉంటుంది. ప్రస్తుతం మేం ఆ మేడం (వినేశ్) సృష్టించిన అలజడిని డీల్ చేస్తున్నాం' అని చెప్పారు.

# నా స్టార్‌డమ్ అక్కడ పని చేయలేదు



**- రజనీకాంత్**

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో తనకు ఎదురైన అనుభవాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు అగ్ర కథానాయకుడు, సూపర్ స్టార్ రజనీకాంత్. ఇటీవల ఆశ్రమ 45వ వార్షికోత్సవం, శ్రీశ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తలైవర్... ఆధ్యాత్మికత ముందు తన స్టార్‌డమ్ చాలా చిన్నదని పేర్కొన్నారు. గతంలో కేవలం రెండు రోజులు గడపడానికి ఆశ్రమానికి వచ్చిన తాను అక్కడి ప్రకృతి ఒడిలో ప్రశాంతతను పొంది ఏకంగా 15 రోజుల పాటు ఉండిపోయానని గుర్తు చేసుకున్నారు. ఒకరోజు గురుదేవ్ సూచన మేరకు ఆశ్రమంలో కలియతిరుగుతున్నప్పుడు వందలాది మంది ఉన్నప్పటికీ తనను కనీసం ఒక్కరు కూడా గుర్తుపట్టకపోవడం తనను ఎంతో ఆశ్చర్యానికి గురిచేసిందని రజనీకాంత్ వివరించారు.

సాధారణంగా తాను ఎక్కడికి వెళ్లినా ఫొటోలు, ఆటోగ్రాఫ్‌ల కోసం అభిమానులు ఎగబడతారని, కానీ ఆశ్రమంలోని వారు కనీసం తనవైపు చూడలేదని ఆయన నవ్వుతూ చెప్పారు. అక్కడ తమిళనాడుకు చెందిన వారు చాలా మంది ఉన్నప్పటికీ ఎవరూ తనను పట్టించుకోలేదని, తాను అభివాదం చేస్తున్నా కనీసం స్పందించలేదని తెలిపారు. ఈ ఘటన తనలోని అహాన్ని ఒక్కసారిగా అణచివేసిందన్నారు. స్టార్‌డమ్ అనేది తాత్కాలికమని, ఆధ్యాత్మికత ద్వారా వచ్చే శాంతి మాత్రమే శాశ్వతమని రజనీకాంత్ వ్యాఖ్యానించారు. సినిమాల్లో గుర్తింపు మనిషితో పాటే అంతమైపోతుందని, కానీ ఆధ్యాత్మిక ప్రయాణం మరణానంతరం కూడా కొనసాగుతూనే ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# వన్స్‌మోర్



## అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం 'రాకా' సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. ఏఏ23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్సైటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫిమేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.

పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తో పాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఏఏ23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తున్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు.

# సమంత 'మా ఇంటి బంగారం'

### కొత్త రిలీజ్ డేట్ జూన్ 16 - యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫిమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే అనివార్య కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్ర బృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది.

'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



## కేన్స్‌లో మెరిసిన ఊర్వశీ రౌతేలా

*ఫ్రాన్స్‌లో జరగుతున్న కేన్స్ చిత్రోత్సవంలో పలు దేశాల సుందరీమణులు హొయలొలికిస్తున్నారు. మే 12న మొదలై 23 వరకు జరిగే ఈ వేడుకలో ఇప్పటికే బాలీవుడ్ నటి అలియాభట్ రెడ్ కార్పెట్‌పై మెరవగా... మరో నటి ఊర్వశీ రౌతేలా లుక్ వైరల్ అవుతోంది. వియత్నాంకు చెందిన ప్రఖ్యాత ఫ్యాషన్ బ్రాండ్ జోలిపోలి కోచర్ రూపొందించిన క్రిస్టల్ గౌనులో తళుక్కున మెరిసింది. ఈ ఫొటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడే మరో విషయం అందరినీ నోరెళ్లబెట్టేలా చేస్తోంది.*

*ఊర్వశీ లుక్ కేన్స్ చరిత్రలోనే అత్యంత విలువైనదని ఫ్యాషన్ నిపుణులు చెప్తున్నారు. రివేరా నది ఒడ్డున దిగిన ఫొటోల్లో ఆమె సాగరకన్యను తలపిస్తోంది. ఆమె ధరించిన డ్రెస్ నీలం రంగును ప్రతిబింబిస్తూ.. వజ్రాలతో రూపొందించారా? అన్నట్లు అనిపిస్తోంది. డేగ ఆకృతిలో ఉన్న హెడ్‌పీస్ గురించి నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఆమె చేతుల్లో కనిపించిన బ్యాగ్ మరింతగా ఆకట్టుకుంటోంది. ఈ రెండింటిలో క్రిస్టల్స్ పొదిగారు. మొత్తంగా ఆమెను ఆ ఆహార్యంలో మెరిపించేందుకు కళాకారులు ఎనిమిది నెలల సమయం వెచ్చించారు. ఈ లుక్ విలువ 155.87 మిలియన్ డాలర్లు ఉంటుందని ఫ్యాషన్ నిపుణుల అంచనా. అంటే భారత కరెన్సీలో రూ. 1.401 కోట్లకు పైమాటే..! అయితే ఈ లెక్కలపై ఎలాంటి ధ్రువీకరణ లేదు.*

## ఆ విరాళాల సేకరణతో ఎన్టీఆర్‌కి సంబంధం లేదు



ప్రముఖ నటుడు ఎన్టీఆర్ పేరు వాడుకుంటూ కొందరు విరాళాలు సేకరించడాన్ని ఖండిస్తూ.. ఆ నటుడి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. వాటితో ఎన్టీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "కొన్ని అభిమాన సంఘాలు ఎన్టీఆర్ పేరుతో చారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తూ విరాళాలు సేకరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ కార్యక్రమాలతో ఆయనకు సంబంధం లేదు. వీటిని ఎన్టీఆర్ ఏ విధంగానూ ఆమోదించడం లేదని స్పష్టం చేస్తున్నాం. ఎన్టీఆర్, ఆయన ఆఫీస్‌తో సంబంధం ఉన్నట్లుగా చెబుతూ కొనసాగిస్తున్న కార్యక్రమాలకు విరాళాలు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని అందరినీ కోరుతున్నాం. ఎలాంటి ప్రకటనలైనా, సామాజిక కార్యక్రమాలైనా.. వాటి వివరాలు నేరుగా ఎన్టీఆర్ నుంచే వెల్లడి అవుతాయి" అని ప్రకటనలో పేర్కొన్నారు.

# శాండల్‌వుడ్‌లో విషాదం

### నటుడు దిలీప్‌రాజ్ గుండెపోటుతో కన్నుమూత

*కన్నడ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్‌రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్‌రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్‌శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్‌రాజ్‌కు నివాళు లర్పించారు. "ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి" అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు.*

*దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతి నాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. దిలీప్ రాజ్ మృతికి కన్నడ సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం తెలిపారు.*

